THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102072 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా వి	1 పైసలు
ఆదివారం సంచి	16 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా పంపుకోబడదు

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘ సహాయం

255 మంది ఉపాధ్యాయుల ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: విశ్వవిద్యాలయాలు, ఇతర కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు వైజ్ఞానిక, సాంకేతిక, ఇంజనీరింగు శాస్త్ర రంగాలలో పరిశోధన లేదా ఉన్నత విద్యాధ్యయనం కొనసాగించేందుకు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం నేటా ఆర్థికసహాయం అందచేస్తున్నది. ఇందుకు సంబంధించిన పథకం క్రింద 1966-67 లో ఆర్థిక సహాయం నిమిత్తం మొదటి దఫాగా 255 మంది ఉపాధ్యాయులు ఎన్నిక అయ్యారు. వీరికి ఆర్థిక సహాయం అందచేసే నిమిత్తం విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం రు. 2,28,800 లు గ్రాంట్లు మంజూరు చేసింది.

సంపుటి: 19 సంచిక: 92 ** హైదరాబాదు, మంగళవారం 12-4-1966 ** 4 పేజీలు 7 పైసలు

స్కాట్‌ను దేశంనుండి బహిష్కరించే ఉద్దేశం

ప్రస్తుతం నాగ సమస్యపై చర్చలు సాగుతున్నప్పుడు అనువుకాదన్న శ్రీదినేశ్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నాగసమస్యకు అంతర్జాతీయ స్వరూపం కల్పించడానికి రెవరెండ్ మైకేల్ స్కాట్ కావించిన ప్రయత్నాల వల్ల భారతప్రభుత్వానికి అసంతృప్తి విస్కాట్‌కు తెలియజేసినట్లు నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ చెల్లడించారు.

భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న మైకేల్ స్కాట్‌ను దేశంనుండి బహిష్కరించాలని ఈ దేశ లోకసభలో పలువురు లోకసభ్యులు కోరిక వ్యక్తపరిచారు. ఈ అభిప్రాయాన్ని గురించి ప్రభుత్వం కూడా పర్యాలోచించింది. ఒక వంక నాగ సమస్యపై చర్చలు సాగుతున్నప్పుడు స్కాట్‌ను బహిష్కరించడం అనువుకాదని భావించబడిందని శ్రీ దినేశ్ సింగ్ అన్నారు.

మరో ప్రశ్నకాయన జవాబిస్తూ తమకు ప్రధాన మంత్రి స్థాయిని ఇతర మంత్రిస్థాయిని కల్పించి గౌరవించాలని రహస్యనాగవాయకులు డిమాండు చేయలేదని అనలు అటువంటిస్థాయి ఇవ్వడమనేమాటే లేదని శ్రీ దినేశ్ సింగ్ తెప్పారు.

ఒకవంక నాగ విద్రోహులు తమ విధ్వంస కార్యకలాపాలను తాముమరింతంగా నిర్వహించేటోంగా కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఈ చర్చలకు ఎందుకు పూనుకుంటున్నదని, నాగ విద్రోహుల చర్యల్ని అరికట్టేందుకు గట్టి పైచిర జాగ్రత్తలు గయికొనాలని శ్రీ డి. సి. శర్మ అన్నారు.

కొంతమంది నాగవిద్రోహులెవ్వరో విధ్వంసకార్యక్రమాలు పాగిస్తున్నప్పటికీ ప్రభావ వంతులంతా శమవిధానం మార్గంలోనానికి సిద్ధమైనారన్న సమాచారం ఆధారంగా రెండేళ్ళక్రితము నాగనాయకులతో చర్చలు ప్రారంభించబడ్డాయి. సంతృప్తికరమయిన పరిష్కారం సాధిస్తామో లేదో చెప్పజాలని స్థితిలో చర్చలు ఉన్నాయి. యింకా ప్రయత్నాలు సాగుతున్నాయి. యీలోగా నాగవిద్రోహులవిధ్వంసచర్యలు ముమ్మరించాయి. తగు అవకాశాలిచ్చి పరిస్థితుల్ని కాగుపరిచే నిమిత్తం విస్తృతప్రయోజనాలాశించి మళ్ళీ చర్చలకు అంగీకరించడం జరిగింది అని శ్రీ దినేశ్ సింగ్ వివరించారు. ప్రస్తుతము సాగుతున్న చర్చల్లో విధ్వంస కార్యకలాపాన్ని ఎలా నిరోధించడమన్నదే ప్రధానాంశంగా పుచ్చుకుని మళ్ళీ ప్రశ్నకాయన సమాధానం తెలుపుతూ అన్నారు.

భారత, నేపాలు ప్రధానుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నేపాలు ప్రధాని శ్రీ సూర్య బహదూర్ థాపా నేడు భారత ప్ర. మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొన్నారు.

ప్రధానులు ఇరువురూ సుమారు గంట కాలం చర్చలు జరిపారు.

చర్చలకు పూర్వం శ్రీ థాపా రాజఘాట్, శాంతివనాలకు వెళ్ళి, మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూల సమాధులకు పూలమాలలు వేశారు.

వరంగలు జిల్లాలో రోడ్డు-భవననిర్మాణాలు

వరంగల్, ఏప్రిల్ 11

మూడవ ప్రణాళిక కాలములో వరంగల్ జిల్లాలో రు. 88,65,000 ఖర్చయ్యే 21 రోడ్డు పనులు మొదలు పెట్టబడినట్లూ, రు. 8,14,000 ఖర్చు అయ్యే పనులు పూర్తయినట్లూ, 17 పనులు నిర్మాణపు వివిధ దశలలో ఉన్నట్లూ రోడ్డు-నిర్మాణాల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తలత్‌బేగ్ చెప్పారు.

రు. 87,07,557 ఖర్చు అయ్యే 12 భవన నిర్మాణాలు ప్రారంభించామనీ, ఇవి నిర్మాణపు వివిధ దశలలో ఉన్నాయనీ అన్నారు.

నాగ సమస్య పరిష్కారానికై సంప్రదింపులు

అజ్ఞాత నాగ ప్రతినిధులకు ప్రభుత్వ వైఖరి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అజ్ఞాత నాగుల ప్రతినిధివర్గ నాయకుడు కుఘాటోసు ఖాయ్ ప్రధాని శ్రీమతి గాంధీతో ఈ నేడు నాగసమస్యపై రాజకీయ సంప్రదింపులు ప్రారంభమైనవి. గంటన్నేపు నేడు జరిపిన సంప్రదింపులలో మరెవ్వరూ పాల్గొనలేదు. నాగాలాండ్ భవిష్యత్తు గూర్చి భారత ప్రభుత్వ దృక్పథాన్ని శ్రీమతి గాంధి నేడు తెలిపారు. రేపు తిరిగి తుది విడుదలకు కుంటారు.

భారత భూభాగంలో అంతర్భాగంగానే నాగసమస్యకు ఎట్టి పరిష్కారమైనా సాధ్యమంటూ మరో విధముగా కాదని భారత ప్రభుత్వం అజ్ఞాత నాగ నాయకులకు స్పష్టపరచదలుస్తునదనిఅధికారవర్గాలు సూచిస్తున్నాయి. నాగాలాండ్ శాంతిబృంద సభ్యులు లేకుండా భారత ప్రభుత్వ అజ్ఞాత నాగుల ప్రతినిధులతో సంప్రదించడం ఇదే మొదటి మారు.

ఈ సంప్రదింపుల అనంతరం అజ్ఞాత నాగ నాయకులకనే చర్చలు సంతృప్తికరంగా సాగుతున్నాయా అని అడుగగా అందువల్లనే సంప్రదింపులు సాగిస్తున్నామన్నారు.

ప్రస్తుత రాజకీయ సంప్రదింపులు ఒకస్థాయికి వచ్చి వివరాలు రూపొందించబడవలసినంటే తర్వాత సమావేశాలు అధికార్ల స్థాయిలో జరుగుతాయని ప్రధాని అట్టి సంప్రదింపులకు హాజరు కారని అధికార ప్రతినిధి తెలిపారు.

శాంతి బృందం సభ్యులు క్యాబినెట్ సెక్రటరీ ధర్మవీర, హోం సెక్రెటరీ పి.ఎల్. సింగ్‌తో రెండుమార్లు నాలుగు గంటలసేపు సమావేశము జరిపారు. పోరాట విరమణను సమర్థవంతముగా అమలుపరచుటకు తీసుకొనవలసిన చర్యల గూర్చి ఒక అంగీకారానికి వచ్చారు. మణిపూర్, అస్సాం, నాగాలాండ్‌లందు ఘర్షణల విరమణకయి మూడు పరిశీలక బృందాలు ఏర్పరచబడుతవి. ప్రతి బృందములో ఇద్దరు సభ్యులు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అజ్ఞాత నాగుల ప్రతినిధి ఒకరు ఉంటారు. వీరుకాక శాంతిబృందం సభ్యులకు గూడా వీనిలో పాత్ర ధర్మం వుంటుంది.

మణిపూర్‌నుండి కొందరు నాగ నాయకులు హోం మంత్రి నందాను క్యాబినెట్ సెక్రెటరీ ధర్మవీరను కలసి అజ్ఞాత నాగులు చేస్తున్న అత్యాచారాలను వివరించారు. ఈ పరిస్థితిని అంతం చేయుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అజ్ఞాత నాగులతో కాల్పుల విరమణ లేకుండా సంప్రదింపుల కొనసాగించరాదని ఈ వ్యవహారము తాడోపేడో తేల్చాలని వీరు కోరారు.

పార్టీ అభ్యర్థుల బాయికాట్

ఓటర్లకు పార్టీరహిత ప్రజాస్వామ్యసభ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 11

నేడు ఎన్నికలలో ప్రజలు అన్ని పార్టీల అభ్యర్థులను "బాయికాట్" చేయవలసిందని "పార్టీరహిత ప్రజాస్వామ్యం" నిన్న విజ్ఞప్తి చేసింది. గత రెండు రోజులనుండి ఇక్కడ జరుగుతున్న సమావేశంలో "పార్టీ రహిత ప్రజాస్వామ్యము" ఉద్యమము పైఅంశముపై ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కన్వీనర్ శ్రీగోరా (శ్రీ గోవరాజు రామచంద్రరావు)పై తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ప్రజాస్వామిక భారత దేశములో రాజకీయ పార్టీలు చాదాపు అన్ని ఎన్నికల బేధాలపై గుత్తాధిపత్యాన్ని వహించి, నిజాయితీ పరులైన ప్రజాస్వామిక వాదులను ఎన్నికల పోటీనుండి భయపెట్టి నిరుత్సాహ పరుస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యములో ఈధోరణి చాలా ప్రమాదానికి దారి తీస్తున్నదని, ఈ ప్రమాద పరిస్థితినుండి దేశాన్ని రక్షించాలంటే నిజాయితీ పరులైన ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో ఎన్నికలలో పోటీనివ్వాలనీ, ఉత్తమ ప్రజాస్వామిక సంప్రదాయాల్ని కాపాడాలనీ వారు కోరారు.

ఆతర్వాత ఈసభ మరో తొమ్మిది తీర్మానాలను ఆమోదించింది. ఎన్నికల కమిషనర్ రాజకీయ పార్టీలకు గుర్తులను కేటాయించి రిజర్వు చేయడాన్ని నివారిస్తూ, ఎన్నికలలో విపరీతముగా ధన వ్యయము చేయడాన్ని ఖండిస్తూ ఎన్నికలలో అభ్యర్థుల డిపాజిట్లను హెచ్చించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఈతీర్మానాలలో పేర్కొన్నారు.

మెజారిటీపార్టీ ద్వారా కాకుండా పార్లమెంటులోని మొత్తము సభ్యులు ప్రధాని మంత్రిని ఎన్నుకోవాలని మరో తీర్మానముద్వారా ఈ సభ సిఫార్సు చేసింది.

పార్టీరహిత ప్రజాస్వామిక ఉద్యమాన్ని పటిష్టము చేయడానికి సత్యాగ్రహ తదితర ఆందోళనల ద్వారా ప్రయత్నించాలని మరో తీర్మానము కోరుతున్నది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని రద్దు చేసి పౌరహక్కులను పునరుద్ధరించాలని ఈసభ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఈసభకు వెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి ఖమ్మం, నల్లగొండ జిల్లాలనుండి మొత్తము 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

....

సుల్తాన్‌పూర్-లఖ్నా ప్యాసెంజరుకు ప్రమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

సుల్తాన్‌పూర్-లఖ్నా ప్యాసెంజరు రైలు, నిహాల్ ఘర్ వద్దగూడ్సు రైలుతో ఢీకొన్నది. ఇందువల్ల 80 మందికి స్వల్పగాయాలు తగిలాయి.

మరో 10 కేంద్ర పాఠశాలల స్థాపన

ఆంధ్రప్రదేశ్‌లో రెండు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రాష్ట్రప్రమేయాలరహితశాఖ అధికార్ల సమావేశంలో భారత ప్రభుత్వం మరో 10 కేంద్ర పాఠశాలలను నెలకొల్పింది.

బొంబాయిలో ఉదయం కళాశాలలు

బొంబాయి విశ్వవిద్యాలయ నిర్ణయం

బొంబాయి, ఏప్రిల్ 11

వచ్చే జూన్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో బొంబాయి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు ఉద్యోగాలు చేసుకొంటూ చదవ దలచిన వారి ఉపయోగం కొరకుఉదయం క్లాసులనుప్రారంభించ తలపెట్టినాయి.

ఈ నిర్ణయాన్ని బొంబాయి విశ్వవిద్యాలయ సిండికేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రతిపక్ష నాయకుల సమావేశానికి తెన్నేటి ప్రతిపాదన

ఎన్నికలలో కలసికట్టుగా వ్యవహరించుటకు

హైదరాబాద్, ఏప్రిల్ 11

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించుటకయి ప్రతిపక్షాలన్నీ ఒక కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకు ప్రజాపార్టీ చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈసమావేశం ఈనెల 29వ జరుగుతుంది.

ప్రతిపక్షాల నాయకులకు పాసిన లేఖలో శ్రీ విశ్వనాథం అందాం కలసికట్టుగా పనిచేస్తే ఎన్నికలలో పోటీ చేయుటకు ప్రతిపక్షాలన్నీ కలసి తమ అభ్యర్థుల నిర్ణయించుకొన్న యెడల ప్రజలకు ప్రతిపక్షాలమీద విశ్వాసము పెరిగి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు తగు శక్తిని పుంజుకోగల వని తెలిపారు

వీటితోకలిసి దేశంలోని ఇట్టి పాఠశాలల సంఖ్య 9688 పెరిగింది.

వీటిలో నాలుగుఇంటివరకే నెలకొల్పబడి పనిచేస్తున్నాయి తక్కిన ఆరు పాఠశాలలూ యీ క్రింది తేదీల్లో 1966 జూన్ నుంచిపని ప్రారంభిస్తాయి

హైదరాబాద్ కేంద్రం, విశాఖపట్టణం; దక్షిణ మండల సైనిక దళం ప్రధాన కార్యస్థానం, పూనా; సైనికదళ కేంద్రం, గోల్కొండ; భారీశకటాల ఫ్యాక్టరీ, ఆవడి, ఆయుధ కర్మాగారం, జబల్‌పూర్; వైమానికదళ కేంద్రం, జబల్‌పూర్.

1968లో మరో 9 కేంద్రాలలో కేంద్ర పాఠశాలను నెలకొల్పే విషయము పరిశీలించబడుతుంది.

సాంఘిక సంక్షేమ శాఖ ఆధీనంలోని పాఠశాలలు

హైదరాబాద్, ఏప్రిల్ 11

రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ యాజమాన్యాన 540 పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి.

వీటిలో మూడు హైస్కూళ్ళన్నీ మిగిలినవి. ప్రాథమిక పాఠశాలలని అధికార ప్రతినిధి ఒకరు తెప్పారు.

వీటి నిర్వహణ బాధ్యతను జిల్లా పరిషత్‌లకూ పంచాయతీ సమితులకు అప్పగించారు, నిర్వహణ ఖర్చును సంక్షేమశాఖ వాటికి చెల్లిస్తుంది

ఈ పాఠశాలలలో చదివే ప్రాథమిక దశ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం, పుస్తకాలు, దుస్తులు ఇత్యాదులకయి సంవత్సరానికి విద్యార్థికి ఐదు రూపాయలూ చెల్లించుతున్నారు.

గాంధీజీ శత జయంతి ఉత్సవ కమిటీ

రాష్ట్ర గవర్నరు అధ్యక్షులుగా ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 11

రాష్ట్ర గవర్నరు శ్రీ సత్యంభాను ఏర్పాటు అధ్యక్షులుగా గాంధీజీ శతజయంతి ఉత్సవ ఉత్సవకమిటీ ఏర్పడింది.

కార్యవర్గంలో ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, యం.ఆర్. అప్పారావు, మర్రి సుదర్శనం, మీర్ అహమద్ అలీఖాన్, డాక్టర్ తెన్నేటి విశ్వనాథం, పి. వెంకటేశ్వర్లు, గౌతు లచ్చన్న, తదితరులు ఉన్నారు. కమిటీకి ముఖ్యమంత్రి నాయకత్వం వహిస్తారు.

పంజాబ్‌లో 29 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి

చండీగర్, ఏప్రిల్ 11

ఈ సంవత్సరంకాటకపరిస్థితులున్నా పంజాబ్‌లో 29 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి కాగలదని అంచనా. గత సంవత్సరం పంజాబ్‌లో 84 లక్షల టన్నుల గోధుమఉత్పత్తి అయింది.

కొత్త పంట నుండి 2½ వర లక్షల టన్నుల గోధుమను అవసరపరిస్థితులలో వాడకానికి పంజాబ్ ప్రభుత్వం నిల్వచేయగలుగుతుంది ఈ నిల్వచేయడమనేది కేంద్ర ప్రభుత్వము గోధుమ మండలాలపై తీసుకొనే నిర్ణయముపై ఆధారపడి ఉంటుంది దక్షిణపంజాబ్‌లో గోధుమపంట కోత ప్రారంభమైంది. ఈనెలముదువరకు మిగతా ప్రాంతాలలో గూడా గోధుమ కోత ప్రారంభమౌతుంది.

నాల్గవ ప్రణాళికలో 200 మిలియనుల పాదరక్షలఉత్పత్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలములో 200 మిలియను జతల పాదరక్షలు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం నిర్ణయించబడినది.

ఇందులో 10 నుండి 12 మిలియను జతల పాదరక్షలు ఎగుమతి చేయబడుతాయి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య చర్మపరిశ్రమల సలహా బృందం సమావేశంలో ఈ సమాచారాన్ని తెలిపారు.

మధిర, కొత్తగూడెంతాలూకాల్లో మంచినీటి కరువు

ఖమ్మం, ఏప్రిల్ 11

ఖమ్మం జిల్లా మధిర, కొత్తగూడెం తాలూకాలలో మంచినీటి కొరత పరిస్థితి తీవ్రంగా ఉంది. బావులన్నీ ఎండిపోయాయి. ప్రజలు ఆందోళనచెందుతున్నారు ఇలాగే మరో రెండు నెలలుగడిస్తే పరిస్థితులు మరింతమించగలవని అధికార ప్రతినిధి ఒకరు విలేకరులకు తెలియజేశారు.

మధిర రైలు స్టేషన్‌లో కూడా మంచినీటి కొరతను రైల్వే అధికారులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

తమ తమ ఇండ్లలోను ప్రైవేటు అధికారులోను ఉన్న బావుల్ని పూడికతీయించుకోడానికి మరింత లోతు తవ్వకానికి పౌరులకు పంచాయతులు, మున్సిపాలిటీలు ఋణాలు ఇవ్వాలని సూచించబడుతున్నది.

ఢిల్లీలో "మంచుతెర" ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

దక్షిణ భారత సినీనట సమాఖ్య ఆధ్వర్యం క్రింద ఇటీవల వైడబ్లు.సి.ఎ. హాల్‌స్టాంటియా హాలులో పార్లమెంటు సభ్యులు శ్రీ "ఆధిత్యోత్తమ" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రపంచరంగస్థల దినోత్సవాలు జరుపబడ్డాయి.

శ్రీ నార్ల అధ్యక్షోపన్యాసమిస్తూ సమాజంలో నాటకకళకు ప్రత్యేక స్థానం వుందనీ దాన్ని పెంపొందించే బాధ్యత ప్రజలపైనే వుందనీ ఉద్ఘాటించారు

కవిగానునాటకరచయిత ప్రయోక్తగాను విఖ్యాతిగాంచిన శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ప్రసంగిస్తూ ఔత్సాహిక నాటక సమాజాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. నాటకకళ విశాలానికినీడలు పోటీగా వస్తున్నాయని అన్నారు. విద్యావ్యాప్తితోపాటుగాని లేక యితర ప్రయోజనాలతోపాటుగాని నాటకాలను ఉపయోగించరాదనీ నిష్టమైన కళగా నాటకాన్ని ప్రత్యేకతను పరిరక్షించాలని శ్రీ అబ్బూరి పేర్కొన్నారు.

తరువాత శ్రీ న్యాయపతి రాఘవేంద్రరావు దర్శకత్వము క్రింద సమాఖ్య సభ్యులు శ్రీ ఆదిపిల్లు వాసిన "మంచుతెర" నాటకాన్ని ప్రదర్శించారు. ప్రణయ తీవ్రతలో అన్నీ అడుగడుగటి ఓడిపోయిన ముగ్ధుడు యువకులగాఢ యితిస్కృతముగాగల ఈనాటకంలో శ్రీయుతులు కె.ఎల్. మూర్తి, కె.వి.ఎస్.శాస్త్రి, న్యాయపతి రాఘవేంద్రరావు, ఎస్.ఎ.ఎల్. వరసింహం, కొత్తివిజితమన్నవనటించారు

సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం.ఎస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

భారత-అమెరికా ఫౌండేషన్

విదేశీ ఆదివాసీలకు

శ్రీ వి.శె. కృష్ణమీనన్ వ్యతిరేకత

బొంబాయి, ఏప్రిల్ 11

విద్యాభివృద్ధికి సాయపడే భారత-అమెరికా ఫౌండేషన్ ఏర్పాటుకు, మనము వలిరేసులు గామరి దానిపై విదేశీయులు ఆధిపత్యాన్ని కాకుండా చూడవలసిన అవసరాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ వి.శె.కృష్ణమీనన్ అన్నారు.

అమెరికా డాలర్ 4.76 నిధులను విద్యాభివృద్ధికి వినియోగించటము అభ్యంతరకరంకాదనీ, ఈ నిధులను యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్‌కు అప్పగించాలని సూచించారు.

కిరోసిన్ సరకు సరఫరాకు కేంద్రం ఏర్పాటు

చేసిందని లోకసభలో మంత్రి శ్రీ అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రాష్ట్రాల కిరసనాయిలు కోటాలు వాటికి సరఫరాలో జరిగే యోగ్యాటు చేశాం గమక కిరోసిన్ కొరత తగ్గుతుందని ఇంధనాలు-రసాయనశాఖ మంత్రి శ్రీ అలగేశన్ చెప్పారు.

రాష్ట్రాలకిచ్చే కోటాలో వాల్వవ వంతు ఆ నా శా ప్రాతిపదిక మీద నిర్ణయిస్తారు మిగిలిది 1966 వాడకం ప్రమాణాలనుబట్టి నిర్ణయిస్తారు.

కోటాలు జిల్లాల ప్రాతిపదికమీద నిర్ణయించుమని రాష్ట్రం రాష్ట్రాలకు సూచించింది. కిరోసిన్ రేషనింగ్ పెట్టి ధరలు నిర్ణయించి డీలర్ల లైసెన్సు విధానాన్ని అమలు జరిపి దొంగ మార్కెట్ అక్రమాలు నిరోధించుమని కూడా రాష్ట్రాలకు సూచించింది.

....

విదేశాలకు వంద కోట్ల జపాన్ అప్పులు

జపాను ప్రధాని ప్రకటనపై ఆర్థిక మంత్రి వివరణ

టోక్యో, ఏప్రిల్ 11

అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఇవ్వదలచిన ఆర్థిక సహాయ కార్యక్రమము అనుకొన్న ప్రకారము సాగితే, అది 1971 వ సంవత్సరానికి వంద కోట్ల అమెరికా డాలర్లకు చేరుతుందని జపాన్ ఆర్థిక మంత్రి అన్నారు.

జపాన్ జాతీయ ఆదాయంలో ఒక శాతం విదేశాలకు అప్పులుగా ఇవ్వదలిచామని ఈమధ్య జపాన్ ప్రధానిచెప్పిన విషయాన్ని వివరిస్తూ ఆర్థికమంత్రి ఈవిషయాన్ని చెప్పారు

1965వ సంవత్సరపు జాతీయాదాయంలో 0.6 శాతం మాత్రమే విదేశాలకు అప్పు ఇచ్చారు-అయినా ఈ మొత్తం 4 కోట్ల డాలర్లువున్నది-

జపాను ఇచ్చే ఆర్థిక సహాయంలో 80 శాతం ఆసియాదేశాలకే లభిస్తుంది.

క్రికెట్ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

"ఎల్లోరా కైలాసదేవాలయము", "వంజాలు వైభవం", "వాలగుళ్ళ జాతరలకు పూర్వరంగం", "వేణుగానం", "గుజరాత్‌లోని కొండదేవాలయాలు" యీ అయిదు డాక్యుమెంటరీ చిత్రాలమీద క్రికెట్‌లో ఆడిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి భారత ప్రభుత్వం పంపిణీ యించింది. ఈ చలనచిత్రోత్సవం 1966 జూన్ 6వ తేదీన ప్రారంభమై జూన్ 12వ తేదీన సమాప్తమవుతుంది.

శ్రీ ఎస్. సుఖదేవ్ నిర్మించిన "గృహదానంవరం" అనే చిత్రంకూడా ఆ ఉత్సవంలో ప్రదర్శించబడుతుంది.

4 వ ప్రణాళిక విదేశీమారకద్రవ్య అవసరాలు

ప్రపంచ బ్యాంకు యు. ఎస్. ప్రభుత్వంతో సంప్రదించుటకు మెహతా ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్లానింగు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ అశోక్ మెహతా నాయకత్వంలో ఆర్థిక ప్రతినిధి వర్గం ఈనెల 17వ వాషింగ్‌టన్‌కు వెళ్ళుతుంది భారత నాల్గవ పంచవర్ష ప్రణాళికకు యునైటెడ్ స్టేట్సు ప్రపంచ బ్యాంకు నుండి లభించే ఆర్థిక సహాయాన్ని గూర్చి ఈ ప్రతినిధివర్గం చర్చల జరుపగలదు

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలములో సాలీనా దాదాపు 150 కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యము కావాలి మొత్తం ప్రణాళికకు 750 కోట్ల డాలర్ల విదేశీమారక ద్రవ్యము అవసరముంటుంది ఇందులో విదేశీ ఋణాల రూపంలో వచ్చేవి గూడా ఉన్నాయి. ఈ ప్రతినిధివర్గంలోని మిగతా సభ్యులు, వి. గోవిందన్ నాయర్ కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.కృష్ణస్వామి ప్లానింగ్ కమిషన్ ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. కె. రామస్వామి ఆర్థిక మంత్రాంగ సలహాదారు

మే 8 వ తేదీన ఈ ప్రతినిధివర్గము స్వదేశానికి చేరుకుంటుంది.

లైబీరియాలో భారత రాయబారి

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

ఘానాలో భారత హైకమీషనరుగా నియమితులయిన శ్రీ కాంతిలాల్ చికల్ ఘాయిపటేల్ లైబీరియాలో రాయబారికూడా నియమించబడ్డారు అయితే ఆయన వచ్చి అక్కడ పదవిని స్వీకరిస్తారు.

శ్రీ ఎస్ వి పటేల్ బొంబాయిలో విద్యాభ్యాసం చేశారు 1949జూలైలో భారత విదేశాంగశాఖలో చేరారు. ఆయన 1949 నుంచి 58 వరకూ బొంబాసాలోనూ, 1958 నుంచి 1963 వరకూ సిడ్నీలోనూ వ్యాపార వ్యవహార కమీషనరుగా పనిచేశారు. 1963 ఫిబ్రవరి నుంచి బుడాపెస్టులో భారత రాయబారిగా పనిచేశారు.

నేపాల్ సందర్శనకు ప్రధాని ఇందిరకు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నేపాల్ రాజు మహేంద్ర ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్ సందర్శనకు రమ్మని ఆహ్వానించారు

ఈ ఆహ్వానాన్ని నేపాలు ప్రధాని సూర్యబహద్దర్ థాపా అందచేశారు. ప్రధాని ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు. వీరు ఎప్పుడు నేపాలు వెళ్ళేది ముందుగా నిర్ణయించబడుతుంది.

ఇండియావల్ల కెనడా ఔదార్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారత దేశం 1958లో కెనడా నుండి కొన్ని గోధుమల బాకుకొండు ఋణాల మొత్తం 10 మిలియన్ కెనడియన్ డాలర్లు చాదాపు రు. 4.4 కోట్లను ఇప్పట్లో చెల్లించవలసిన అవసరము లేదని కెనడా ప్రభుత్వం నిర్ణయించడాన్ని భారత ప్రభుత్వం ఆహ్వానించింది. కెనడా ఈవిధంగా భారత దేశానికి తోడ్పడుతున్నందుకు సంతోషము వ్యక్త పరచబడినది.

మొక్కజొన్న పొత్తుల ద్వారా ప్లైవుడ్ తయారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

మన దేశములో మొక్కజొన్న గింజలను పొత్తులనుంచి వేరు చేసిన పిమ్మట పొత్తులను వృథాగా అవతల పారవెయ్యడమో లేక వాటిని వంట చెరకుగా ఉపయోగించడమో జరుగుతూంది. చాలా రకాల పొత్తులు ప్లైవుడ్‌లో మధ్య భాగముగా ఉపయోగించడాన్ని చాలా కాలముగా నిర్లక్ష్యము చేస్తూ ఉంది. మొక్కజొన్న పొత్తులనుంచి ఉప్లవాహకము కాదు కనుక వేడిమిని, శబ్దము దీని ద్వారా సులభముగా చొచ్చలేవు నీరు, అవిరి, మంచు కేమదీని ఏమీ చేయలేవు. మొక్కజొన్న పొత్తులను కాగుచున్న మండెములో సమ భాగములుగా అడ్డముగా కోసి తగిన జిగురతో పలుచని పదార్థము అతికి ప్లైవుడును తయారు చేయవచ్చును.

ఈ విధముగా తయారయిన ప్లైవుడు సాధారణ ప్లైవుడు కలిసి తేలిగా, చక్కువ బరువులోనూ ఉంటుంది అయితే కాకుండా మన్నిక కూడా బాగుంటుంది ఉప్లైవుడును ప్రారంభములో జాగత్తగా భద్రపరచి ట్లయితే ఇది చక్కని కాలము మన్నుతుంది. (ఎ ఎ ఎస్)

సింగపూర్‌ను గురించి చాలని సుర్నో ఆదేశం

ఏకేశియా వ్యతిరేకతను తీవ్రతరము చేసే ఉద్దేశం

సింగపూర్, ఏప్రిల్ 11

సింగపూర్ ప్రభుత్వాన్ని గురించి ఇండోనేషియా చర్యలు తీసుకోవలసిందని మాతన ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా॥ ఆదమ్ మలిక్‌ను ప్రెసిడెంట్ సుకర్నో ఆదేశించాడని జకార్తా రేడియో ప్రకటించిట్టు సింగపూర్ వర్గాలు చెల్లడించాయి.

సింగపూర్‌లో భవనము లో సుర్నో రిపబ్లిక్ మంత్రివర్గ సమావేశములో ఈ విషయాన్ని డా॥ మలిక్ చెప్పిట్టు తెలుస్తున్నది. అయితే సింగపూరును గురించి మలేషియా పట్ల తమ వ్యతిరేక విధానాన్ని దృఢతరము చేయాలనే ఉద్దేశ్యముతో సింగపూరు వర్గాలు అనుకొంటున్నాయి.

సింగపూర్‌ను గురించి తొందరి త్వరలోనే తాము ప్రకటిస్తామని డా॥ మలిక్ చెప్పిన అంశము సింగపూర్ ప్రభుత్వము రేడియోలో విన్నట్లు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ విషయము పై వచ్చే సోమవారము సింగపూరు ప్రభుత్వము ఒక ప్రకటన చేయగలదని ఆయన అన్నారు.

---

30 కోట్ల వ్యయంతో సప్తాహ కర్మాగారం

అహ్మదాబాద్, ఏప్రిల్ 11

కోయలీ రిఫినరీలో 30 కోట్ల రూపాయల వ్యయంతో సప్తాహ కర్మాగారాన్ని వెలకొల్పుటానికి సర్వసన్నాహాలు పూర్తవుతున్నాయి

కోయలీ రిఫైనరీ కార్యక్రమము చురుకుగా జరుగుతున్నది. ఈ పెట్రోలు రెండవదశ నిర్మాణము త్వరలో పూర్తి కావుతుందని దీని అధారంగా నిర్మించబడే పెట్రోరసాయనిక ప్రధాన కర్మాగారం "సప్తాహ" కు మూడు అమెరికన్ కంపెనీల సహకారము లభిస్తుందని దూరిగా తెలుస్తున్నది.

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఆస్పత్రిలో చేరిక

అలసట వలన జబ్బుపడిన వైనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అలసటవల్ల తీవ్రంగా కృశించి పోయినందున నిన్న మధ్యాహ్నం ఇక్కడ వెల్లింగ్‌టన్ నర్సింగ్ హోమ్‌లో చికిత్స నిమిత్తం చేర్పబడినారు శ్రీ సేన్ కొన్ని రోజులపాటు సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవడం అవసరమని నర్సింగ్ హోం డాక్టర్లు సలహా ఇచ్చారు

ఇక్కడ జరుగుతున్న ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరైన శ్రీ సేన్ తరోజు మధ్యాహ్నం అకస్మాత్తుగా జబ్బు పడిపోయారు.

ఈ పరిణామం శ్రీ సేన్ విపరీతంగా తమ కార్యక్రమాలలో నిమగ్నులైనందుకు అలసిపోయారని ఆయన మిత్రులు చెల్లడించారు.

ఈ దినమే శ్రీ సేన్ తమ 70 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు ఉదయం వారిని అభినందించడానికి కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ కామరాజ్ నాడార్ మరి శ్రీ శ్రీ నందా మొదలైనవారు వచ్చి వెళ్లారు.

శ్రీ సేన్ ఆరోగ్యంపట్ల ఆందోళన చెందవలసిన పనిలేదని, విశ్రాంతివల్ల కోలుకుంటారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మాథెన్ ప్రకటించారు.

రాష్ట్ర పరిషత్ సంక్షిప్త సమాచారము

చైత్ర శుక్ల సప్తమి
ఉ 10-7 పూర్వాషాఢ సా 6-26
రాహు 3-13 మొ: 4-2 వరకు
(శాలివాహనశకము: 2-1-1888)
12-4-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 ఏప్రిల్ 1966 మంగళవారం

ఆహార సమృద్ధికి అవసరమైన చర్యలు

—(౨)—

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినంత తక్కువ కాలములో, అత్యధికము చేయుటకు అవసరమైన చర్యలను గురించి ఆలోచన చేయడానికి ఢిల్లీలో రెండురోజులపాటు సమావేశమయిన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రోత్సాహకరమైన నిర్ణయాలను ప్రకటించినారు. ఆహార ధాన్యాల సమృద్ధికి అత్యవసరమైన ఈ నిర్ణయాల దృష్ట్యా, రెండురోజులపాటు కేవలము వ్యవసాయిక సమస్యలను గూర్చి మాత్రమే చర్చించడానికి జరిగిన మొన్నటి ముఖ్యమంత్రుల సమావేశము గణనీయమైనదని చెప్పవలెను. కేంద్ర ప్రభుత్వము 1966-67వ సంవత్సరానికోరకు రూపొందించిన వ్యావసాయిక ఉత్పత్తుల విధానము మొన్నటి సమావేశములో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆమోదము సంపాదించినది. ముఖ్యమంత్రుల సమావేశములో మాట్లాడుచు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించినట్లు ఆహారం స్వయం సమృద్ధికారకు మనము జరుపుచున్న కృషిలో 1966-67వ సంవత్సరానికోరకు కేంద్రము రూపొందించిన కార్యక్రమము మైలురాయిగా, ఒక ప్రధానమైన మలుపుగా నిలిచి పోగలదు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలములో మొత్తము దేశములో, 82 మిలియన్ ఎకరాల భూమియందు సాంద్ర వ్యవసాయ పద్ధతుల ద్వారా బియ్యము, గోధుమలు మొదలయిన ఆహార ధాన్యాలను అత్యధికముగా ఉత్పత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయిక శాఖ ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించినది ఈ పథకము ప్రకారము యీ సంవత్సరం అనగా 1966-67వ సంవత్సరములో 60 లక్షల యెకరాల భూమియందు యీ కార్యక్రమము అమలు జరుగగలదు. ఈ పథకాన్ని సమర్థవంతముగా నిర్వహించి అమలు జరుపడములో కేంద్ర ప్రభుత్వ స్థాయి నుండి రాష్ట్ర ప్రభుత్వ స్థాయివరకు, రాష్ట్ర ప్రభుత్వములో యింకను క్రిందిస్థాయిల వరకు యెవరి బాధ్యతలు యేమిటి అను విషయములో గూడ స్పష్టముగా వర్గీకరణ చేయడానికి, కార్యక్రమాన్ని సిద్ధపరిచడానికి నిర్ణయించడము ప్రశంసనీయమయిన విషయము.

ఆధునికమయిన సాంద్రవ్యవసాయ పద్ధతుల ద్వారా బృహత్తరమయిన యీ పథకాన్ని అమలు చేయడములో మేలు రకపు విత్తనాలు, యెరువుల మొదలయిన వాటి ప్రాముఖ్యమును మరచిపోవడానికి వీలు లేదు. ప్రతి రాష్ట్రములోను, ఆ రాష్ట్రము స్థాపించి 600 యెకరాల మేలురకపు విత్తనాల క్షేత్రానికి తోడుగా కేంద్ర ప్రభుత్వము మరొక 1,00 యెకరాల మేలురకపు విత్తనాల క్షేత్రాన్ని స్థాపించడానికి నిర్ణయించినది. ఇదొక గూడ సమంజసమయిన. ప్రయోజనకరమయిన నిర్ణయము మొన్నటి ముఖ్యమంత్రుల సమావేశములో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించిన వివరాల ప్రకారము యిక యెరువుల సరఫరా గూడ సంతృప్తికరముగా నుండగలదని భావించవచ్చును. మొత్తము మీద మొన్నటి ముఖ్యమంత్రుల సమావేశములో కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ ప్రతిపాదించిన ఆహార సమృద్ధి పథకము సాహసవతమయినది అదిసకిమముగా అమలు జరిగినచో ఆహార సమస్య రెండు మూడు సంవత్సరాలలోనే పరిష్కారము కాగలదనుటలో యెంతమాత్రము సందేహము లేదు ఈ పథకములో మొదటి మెట్టు 1966-67వ సంవత్సరము, యీ సంవత్సరములో 95 నుండి 97 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను పండించవలెనన్నది మన లక్ష్యము. ఈ లక్ష్యాన్ని అందుకొనడానికి మనము చూపెడి సామర్థ్యము మన భవిష్యత్తు కృషికి సూచి చగలదు.

రొడీషియాకు వెళ్ళే నూనె నౌకమళ్లింపు

బ్రిటన్ నౌకాదళం చర్య

లండన్, ఏప్రిల్ 11

రొడీషియాకు నూనెను తీసుకవెడుతున్న నౌకలను నిన్న బ్రిటిషు నౌకాదళం బైరావద్ద మోజాంబిక్ రేవులో అడ్డగించి మరో వైపునకు మళ్ళించాయి.

ఈ విషయాన్ని బ్రిటిషు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటిస్తూ బ్రిటిషు నౌకాదళంలోని నావలాదళం నిన్న రొడీషియా పైప్‌లైనుకు 150 మైళ్ళ దూరంలో ఈ నూనె వాహక నౌకను ఆపి స్వాధీనంచేసుకుంది రొడీషియా పయి బ్రిటిషు ప్రభుత్వము విధించిన నూనె నిషేధపు ఆంక్షల అమలులో ఈచర్య అంతర్భాగం

ఇటలీకి చెందిన ఈ నూనె వాహక నౌకలు బ్రిటిషుఆటకాయింపునుగిరోధించలేదు, ఆతర్వాత ఈ నౌకలుమరో వైపు బయలుదేరినట్లు తెలుస్తున్నది.

భద్రతాసమితి తీర్మానం ఇచ్చిన అధికారాలతో బ్రిటిషు ప్రభుత్వం ఈచర్య తీసుకొన్నది.

నిజామాబాదు జిల్లా కాంగ్రెసు భవనం

నిర్మాణానికై నిధి వసూలుకు తీర్మానం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, ఏప్రిల్ 11

నిజామాబాదు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము నిన్న జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు డా॥ కె వి రెడ్డి అధ్యక్షతన సమావేశమైనది జిల్లా కాంగ్రెసు భవననిర్మాణ నిమిత్తం 3 లక్షలు రూపాయలు పోగుచేయుటకు తీర్మానించబడింది కాకినాడలో జరుగబోవు రాజకీయమహాసభకు కేంద్ర మంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డిని అధ్యక్షత వహించుటకై ఆహ్వానించాలని పి సి సి విజ్ఞప్తిచేస్తూ మరొకతీర్మానము చేయబడినది. కాంగ్రెసుభవన నిర్మాణము నిమిత్తము 80 మందితో ఒక కమిటీ కూడ వేయబడినది.

....

కరీంనగరు డివిజనల్ ఆర్. టి. సి. ఉద్యోగుల సమావేశం

కరీంనగర్, ఏప్రిల్ 11

కరీంనగర్ డివిజనల్ బ్రాంచి ఆర్. టి. సి. ఉద్యోగుల సమావేశం ఏప్రిల్ 7 వ తేదీన జరిగింది

ఈ సమావేశంలో మార్చి 28 వ తేదీ సమ్మె తర్వాత సంభవించిన పరిణామాలను సమీక్షించారు.

ది వేతనంమీద పనిచేసే కార్మికులకు బోనస్ నోటీసులు ఇవ్వటాన్ని సమావేశం నిరసించింది

సంస్థ ఇస్తానన్న పెర్సెంటేజ్ పథకము సూచనకు వ్యతిరేకత ఆమోదించటాన్ని బట్టి నిరసించారు. కార్పొరేషన్ ప్రభుత్వ సంస్థ గనుక గనుక కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అనుసరించాలని తీర్మానించారు.

నాయకుల శ్రద్ధవహించాలి

అంటరానితనం ఏనాడో తొలగేది

రాయలసీమ తదితర ప్రాంతాలలో ఈదురాచారాన్ని ఇంకా పాటిస్తున్నారని శ్రీ పెరుమాళ్

హైదరాబాదు, ఏప్రిల్ 11

దేశంలో గ్రామాల స్థాయిలో అంటరానితనాన్ని ఇంకా ప్రజలు అనుసరిస్తున్నారని, అస్పృశ్యత నేరాలను కనిపెట్టడానికి ప్రభుత్వం ఒక స్వతంత్ర శాఖను నియమించి ఈదురాచారాన్ని రూపుమాపవచ్చునని నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో పార్లమెంటు సభ్యులు శ్రీ యల్. ఎలిమా పెరుమాళ్ సూచించారు. వీరు అస్పృశ్యతా సంఘానికి చైర్మన్‌గా వున్నారు.

ఇక్కడ పత్రికా విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పెరుమాళ్, దురాచారాన్ని అరికట్టడానికి రేడియో తదితర ప్రచార సాధనాల ద్వారా ముమ్మరంగా ప్రజలలో ప్రచారం సాగించవలసిన అవసరముందని చెప్పారు.

రాజకీయ నాయకులు తలచుకుంటే ఈ దురాచారాన్ని సమూలంగా పెకిలివేయగలరని కాని మహాత్మా గాంధి మరణం తర్వాత నాయకులు ఈ అంశం పట్ల ఏమాత్రం శ్రద్ధవహించడ లేదని ఆయన విమర్శించారు.

9 మంది సభ్యులగల ఈ సంఘం అస్పృశ్యతా నిర్మూలనంపై తమ సిఫార్సులను ఈ సంవత్సరాంతంలోగా లేదా వచ్చే జనవరి నాటికి ప్రభుత్వానికి నివేదించగలదని శ్రీ పెరుమాళ్ చెల్లడించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ గ్రామాలలో ఇప్పటికీ హరిజనులను తదితర దళిత జాతీయులను మంచినీటి బావులనుండి నీటిని తోడుకోనివ్వరని. ఈ దురాచారం ఒక రోజులోతప్పనిసరి పెట్టడానికి ప్రభుత్వం ఒక స్వతంత్ర శాఖను నియమించి ఈదురాచారాన్ని రూపుమాపవచ్చునని నిన్న ఇక్కడ విలేకరులతో పార్లమెంటు సభ్యులు శ్రీ యల్. ఎలిమా పెరుమాళ్ సూచించారు. వీరు అస్పృశ్యతా సంఘానికి చైర్మన్‌గా వున్నారు.

ఇక్కడ పత్రికా విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పెరుమాళ్, దురాచారాన్ని అరికట్టడానికి రేడియో తదితర ప్రచార సాధనాల ద్వారా ముమ్మరంగా ప్రజలలో ప్రచారం సాగించవలసిన అవసరముందని చెప్పారు.

రాజకీయ నాయకులు తలచుకుంటే ఈ దురాచారాన్ని సమూలంగా పెకిలివేయగలరని కాని మహాత్మా గాంధి మరణం తర్వాత నాయకులు ఈ అంశం పట్ల ఏమాత్రం శ్రద్ధవహించడ లేదని ఆయన విమర్శించారు.

9 మంది సభ్యులగల ఈ సంఘం అస్పృశ్యతా నిర్మూలనంపై తమ సిఫార్సులను ఈ సంవత్సరాంతంలోగా లేదా వచ్చే జనవరి నాటికి ప్రభుత్వానికి నివేదించగలదని శ్రీ పెరుమాళ్ చెల్లడించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ గ్రామాలలో ఇప్పటికీ హరిజనులను తదితర దళిత జాతీయులను మంచినీటి బావులనుండి నీటిని తోడుకోనివ్వరని. ఈ దురాచారం ఒక రోజులోతప్పనిసరి అన్ని రాష్ట్రాలలోని గ్రామాలలో వుందని శ్రీ పెరుమాళ్ చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన ఒక ఉదాహరణమిస్తూ గుంటూరులోని ఒక ప్రభుత్వపు చెరువునుండి హరిజనులను సవర్ణులు నీళ్ళు తీసుకోనివ్వలేదని జిల్లా పోలీసు సూపర్నింటెండెంటు ఒక వ్యక్తిపై కేసుపెట్టి కోర్టు ద్వారా రూల్ ఆఫ్ లా విధించారని చెప్పారు. అలాగే అనంతపురం జిల్లాలోని తదితర తాలూకాలలో మొన్నటి వరకు సాంఘిక సంక్షేమశాఖ అధికారులోవున్న ఒక పాఠశాలలో హిందు విద్యార్థులను హరిజన విద్యార్థులను వేరు వేరుగా కూర్చోబెట్టి అంటరాని తనాన్ని పాటించేవారు అనంతపూర్ కి 10 మైళ్ళ దూరంలోవున్న ఒక గ్రామంలో సహకార డిపోలో రిజిస్ట్రార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పదవుల్లోవున్న ఇద్దరు వ్యక్తులు హరిజనుల కావడంవల్ల వారికి ఎక్కడా ఇళ్ళు అద్దెకు దొరకలేదు. గత్యంతరంలేక జిల్లా కలెక్టర్ వారిద్దరిని జిల్లా కార్యాలయానికి బదిలీచేశారని శ్రీ పెరుమాళ్ వివరించారు.

మద్రాసు రాష్ట్రంలోని తిరుచినాపల్లిలో హరిజనులు క్రైస్తవమతాన్ని స్వీకరించిన తర్వాత కూడా వారిని చర్చిలలోనికి రానివ్వలేదు ఒక మతగురువు ఈ నిషేధాన్ని విమర్శించగానే అతన్ని ప్రకియిస్తవులు కొట్టారు. ఇక మైసూరు నగరంలో ఈనాటికీ హరిజనులు లేవరైనా చెప్పులేసుకొని వీధిలో కనపడే ఎవర్నులు సహించరని శ్రీ పెరుమాళ్ అభివర్ణించారు.

రాయలసీమలో అంటరానితనం మరీ తీవ్రంగావుందని వారు చెప్పారు. నిన్న నగరంలోని అధికార-అధికార ప్రముఖులతో చర్చలు జరిపిన తర్వాత ఈ సంఘం హైదరాబాదు నుండి బయలుదేరి వెళ్ళిపోయింది.

చైనాకు విరుద్ధంగా భారత్-అమెరికా రష్యా

బలాన్ని కూడగడుతున్నాయని నవచైనా వార్తా సంస్థ ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 11

చైనాకు విరుద్ధంగా అమెరికా, రష్యా, భారతదేశాలు తమ "దుష్ట యత్నాలు"ను మూకుమ్మడిగా ప్రయోగిస్తున్నాయని నవచైనా వార్తా సంస్థ ఆరోపించింది.

ఈ వ్యతిరేక చర్యలను తీవ్రతరం చేయడానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీలి వాషింగ్‌టన్‌లో సామ్రాజ్యవాదులను, మాస్కో నివాస స్థానం కలుసుకొనవచ్చారని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

భారతీయ అభివృద్ధి నిరోధకులు అమెరికా సామ్రాజ్యవాదులకు, రష్యన్ రివిజనిస్టులకు తొత్తులుగా మారిపోయారని చైనా వార్తా సంస్థ అక్షేపంగా వ్యాఖ్యానించింది.

ఘనాలో విప్లవానికై ఎన్ క్రుమా ప్రోత్సాహం

సమ్మెలు, కుట్రలు జరుపాలని ప్రజలకు హితవు

డాకార్, ఏప్రిల్ 11

ఘనాలో సైనిక ప్రభుత్వాన్ని కూలదోయడానికి దేశవ్యాప్తంగా సమ్మెలు, కుట్రలు జరుపవలసి దని ఘనా మాజీ అధ్యక్షుడు డా॥ కె ఎన్ క్రుమా రేడియో కొనాక్రీలో గత రాత్రి ప్రసంగిస్తూ ఘనా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

48 రోజుల క్రితం పదవీ భ్రష్టుడైన ఎన్ క్రుమా పారుగుదేశమైన గినీలో ఆశ్రయం పొందిన తరువాత ఇప్పటికి 5 సార్లు రేడియో ప్రసంగాలుచేశారు ఘనాకు మానిటర్ చేయబడిన ఈ ప్రసంగాల ద్వారా ఆయన ప్రజలకు సలహాలు చేస్తున్నారు, ఘనాను విముక్తి కోసం సైన్యం గావించబడుతుందని గినీ అధ్యక్షుడు చేసిన ప్రకటనను నిన్నటి ప్రసంగంలో ఎన్ క్రుమా ఖండించారు.

ఘనా విముక్తికోసం విశేష సైన్యం అక్కరలేదని ఘనా ప్రజలు తమంతట తాము, సామ్రాజ్యవాదుల తొత్తులను కూలదోయాలని ఎన్ క్రుమా కోరాడు.

ఈనాటి ఘనా ప్రజలు తిరుగుబాటు నాయకులను పదవినుండి తొలిగించవలసిందని ఎన్ క్రుమా విచారం వ్యక్తం చేశాడు.

భూటాన్ అభివృద్ధికి భారత్ సహాయం అధికం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భూటాన్ అభివృద్ధి కార్యక్రమాలలో భారత ప్రభుత్వము, భూటాన్ ప్రభుత్వానికి ఉదారముగా సహాయాన్ని అందిస్తున్నది.

1965 మార్చి మాసాంతానికి భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు గాను భారత ప్రభుత్వము 800 లక్షల రూపాయలు సహాయముగా ఇచ్చింది. 1965-66 బడ్జెటులో, 275 లక్షల రూపాయలు అదనముగా కేటాయించటము జరిగింది భూటాన్‌ను అర్థికముగా పటిష్టము చేయటానికి ఈఅభివృద్ధి ప్రణాళికలు బహుముఖముగా రూపొందించబడినవి.

కేంద్ర జలవిద్యుత్ సంస్థానికి చెందిన పటేశ్వర్ బ్రదర్ వారుతొలిగా భూటాన్‌లో ప్రారంభించిన తమ పరిశీలనా కార్యక్రమాలు పూర్తిచేసి మరి ఆరు జలవిద్యుత్ పథకాలను గురించి పరిశీలనలు జరపటానికి పూనుకున్నారు

జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియావారు, భూటాన్ భూగర్భాలో లభ్యమయ్యే ఖనిజ సంపదలను గురించి పరిశోధనలుచేసి డోలమైట్, సున్నపురాయి, రాగి ఇప్పుడు, గ్రాఫైట్ నిధులను కనుగొన్నారు. 188 మిలియన్ టన్నుల ఉన్నత ప్రమాణము గల డోలమైట్, 67 మిలియన్ టన్నుల సున్నపురాయి నిధులున్న ప్రాంతాలన్నీ వారి పరిశోధనల వలన వెలుగడ్డాయి

భూటాన్‌లో భారత ప్రభుత్వము నెలకొల్పిన విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలు, వాతావరణ సూచన కేంద్రాలు, ఆ ప్రభుత్వానికి ఒప్పగించటానికి నిర్ణయము జరిగింది.

యీ వాతావరణ కేంద్రాలను ఇండియాకు భూటాన్ ప్రభుత్వమే నిర్వహిస్తుందని, ఇదివరకటివలె వాతావరణ సూచనలను ప్రసారము చేస్తుందని విశ్వసించబడుతున్నది.

(యు. పి. యస్)

శ్రీ సత్యబహదూర్ ధాపాకు స్వాగతం

మన దేశంలో నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుని 17 దినాల పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

మన దేశంలో 17 దినాల అధికార పర్యటన కార్యక్రమంపై నేడు రాజధాని నగరానికి వచ్చిన నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ సూర్య బహదూర్ ధాపాకు పాలంవిమానాశ్రయములో భారత ప్రధాని శ్రీ మతి ఇందిరా గాంధి స్వాగతమిచ్చారు.

శ్రీ ధాపా నతిరమేతంగా వచ్చారు భారత నేపాల్ దేశాల మధ్య గల చరిత్రాత్మక స్నేహ సంబంధాలు శ్రీ ధాపా పర్యటన తో మరింత సుదృఢం కాగలవని ప్రధాని శ్రీమతి ఇందిరగన పాత్రికేయ సమావేశంలో అన్నారు.

ధన్యవాదాలర్పిస్తూ శ్రీ సూర్య బహదూర్ ధాపా భారత నాయకులను కలిసి ఉభయ దేశాలకూ ప్రయోజనకరమయిన అంశాలను గురించి చర్చించుకోడానికి అవకాశము లభించినందుకు హర్షం వెల్లడించారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ దినేశ్ సింగ్, ఖాట్మాండులోని భారత రాయబారి శ్రీ శ్రీమన్నారాయణ దౌత్యప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

నేపాల్ మంత్రిమండలి అధ్యక్షునితో పాటు నేపాల్ విదేశాంగశాఖ అధికారులు అర్థికవ్యవహారాలమంత్రిత్వశాఖ అధికారులు మద్రాసు వచ్చారు

ప్రత్యేక రాయల్ నేపాల్ ఏర్ లైన్స్ విమానంలో ఢిల్లీకి శ్రీ ధాపా చేరిన వెంటనే సైనిక గౌరవ వందనం సమర్పించబడింది. విమానాశ్రయం నుండి ప్రధానితో కలిసి శ్రీ ధాపా రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు.

శ్రీ సూర్య బహదూర్ ధాపా భారత యూనివర్సిటీల్లోనే విద్యార్జన సాగించాడు. భారతీయ విద్యాసంస్థలలో విద్యనార్జించిన విద్యార్థికి జాతి సాదరంగా ఆహ్వానించడానికి ఎంతో సంతసిస్తున్నారని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు. సమాధాన ప్రసంగములో శ్రీ ధాపా నేపాల్ రాజుకుండి జాతి రాష్ట్రపతికి భారత ప్రజలకు శుభాకాంక్ష సందేశాన్ని కొనివచ్చానని తెలిపారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వల్ల భారతీయులకు సంభవించిన అపార నష్టానికి నేపాల్ పౌరుడుగా ఆయన వ్యక్తం చేశారు. ఉభయదేశాల పరస్పర సహృద్భావ సహకారాలను ఆయన అభినందించారు.

చనిపోయిన వారి కిందే జమ

బ్రతికి తెలియని సైనికుల కుటుంబాలకు నష్టపరిహారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కర్తవ్యశాల వ్యవధి లోపున తిరిగి రాకున్నట్లయితే అజాపజా తెలియని సైనికులు చనిపోయిన వారి కిందే జమకట్టబడి ప్రభుత్వ నిబంధనల ప్రకారము వారికుటుంబాలకు నష్టపరిహారం చెల్లించబడగలదని నేడు లోకసభలో రక్షణ ఉత్పత్తి శాఖమంత్రి ఎ ఎం థామస్ చెల్లడించారు. ఇలా పత్తా తెలియని సైనికులు 490 మంది ఉన్నారట. వీరు ఇటీవలి ఇండో-పాక్ యుద్ధములో పాల్గొన్న సైనికులు.

పాకిస్తాన్‌కు 59 టాంకులిచ్చి చైనా సప్లయి చేయడం భారత దేశానికి ప్రతికూలంగా పాక్-చైనా కుట్రగానే భావించబడుతుందా అని మరో సదస్యుడు లోకసభలో నేడు విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌అన్నారు పరిస్థితులన్నీ ఎదుర్కోడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని కూడా ఆయన జవాబిచ్చారు.

దేశ పరిస్థితులకనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు

అమలుపర్చాలని "వ్యవసాయ నిర్వహణ శిబిరం"లో శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అధునాతన వ్యవసాయ పద్ధతులను అవలంబించుటలో రైతుల సహకారాలను తీర్చి ఫలితాలను ప్రత్యక్షంగా చూపవలసిన అవసరముందని నేడిక్కడ కేంద్ర ఆహార-వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉద్బోధించారు ప్రపంచ ఆహార-వ్యవసాయ సంస్థ సాంతీయ శాఖ ఏర్పాటుచేసిన "వ్యవసాయ నిర్వహణ" అనే ప్రత్యేక సమావేశానికి శ్రీ సి సుబ్రహ్మణ్యం పారంభోత్సవం చేశారు రైతులు ప్రయోగాత్మకంగా అనుసరించే వ్యవసాయ ఫలితాలను శాస్త్రజ్ఞులు ప్రత్యక్షంగావున్న పరిస్థితుల్లో-వాతావరణంలో వాటి అమలును వారు కోరుకోరని ఆయన చెప్పారు.

అధిక ఫలనాయాన్ని ఇచ్చే కొత్త విత్తనాలను వాడిన పక్షంలో అత్యధికంగా నష్టపోయే ప్రమాదం కూడా వుంటుందని రైతులు భావిస్తారని మంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయ ఆర్థికవేత్తలు, వ్యవసాయ నిర్వహణ నిపుణులు ప్రస్తుతం అవల్లోవున్న పంటలు పండించే పద్ధతులను మార్చడానికి ప్రవేశపెట్టవలసిన మార్పులను సూచించవలసిన దని, రైతులు కొత్తవిత్తనాలు కొత్త పద్ధతులద్వారా నష్టపోకుండా పంటలు పండించే పద్ధతులను కోరుకోరని ఆయన చెప్పారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతినిధులతో ముఖ్యమంత్రుల సమావేశం తీసుకొన్న ముఖ్య నిర్ణయాలను వివరిస్తూ దేశంలో వచ్చే ఏడ్లలో పంటల విస్తీర్ణం వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి కృషిజరగగలదని చెప్పారు.

"వ్యవసాయ నిర్వహణ" గోష్ఠికి ఆసియా, దూరప్రాచ్య దేశాలనుండి వివిధ సంస్థలనుండి ప్రతినిధులతోపాటు పరిశీలకులు కూడా వచ్చారు.

వ్యవసాయ నిర్వహణలోపరిశోధన జరుగవలసిన అవసరాన్ని నొక్కిచెబుతూ ఈనిర్వాహకులు రైతులకు మార్గదర్శకులుగానే కాకుండా, ధాన్యాల ధరలను నిర్ణయించడంలోకూడా ప్రభుత్వానికి తోడ్పడగలరని మంత్రి వివరించారు.

వ్యవసాయ నిర్వహణవిధానాలను పాలకత్వత్రి, కోళ్ళపెంపకం మొదలయిన రంగాలకు కూడా వర్తింపచేయాలని మంత్రి సూచించారు

వ్యవసాయ పరిశోధనలను ఆచరణయోగ్యంగా మార్చాలని, జిల్లాసాంద్ర వ్యవసాయ కార్యక్రమాలకింద వ్యవసాయ ప్రణాళికలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని వారు చెల్లడించారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. శివరామన్ ప్రతినిధులకు స్వాగతము చెప్పారు.

....

అటలమ్మనిరోధానికి కొత్తటీకా మందు

లండన్, ఏప్రిల్ 11

నైజీరియా, బ్రిటన్‌లలో ఏడు సంవత్సరాలు విజయవంతంగా జరిగిన ప్రయోగాల ఫలితంగా "అటలమ్మ వ్యాధి" నిరోధానికి ఉపయోగపడే కొత్తటీకా మందు తయారైనది. వెల్కమ్ ధర్మసంస్థ ఆలూకు వ్యాధి నిమి విభాగం యీమందును తయారు చేసినది.

అటలమ్మ వ్యాధి పసిపిల్లలకు పాఠాపాయం కలిగించవచ్చు. ఈ వ్యాధి వచ్చి తగ్గిన తరువాత అనేక రుగ్మతలు శరీరంలో ప్రవేశించే ప్రమాదం ఉంటుంది. ఆఫ్రికా దేశాలలో యీ వ్యాధి చాలా ఎక్కువ బ్రిటన్ వంటి దేశాల్లోకూడా యీ వ్యాధి వచ్చి తగ్గిన తరువాత కంటి జబ్బు చెవి జబ్బు వచ్చే అవకాశం వున్నది.

అటలమ్మ వ్యాధికి కారణమయిన క్రిములలో "చెక్స్ హామ్ 20" అనే రకం "క్రిమి ప్రదర్శనం"తో నైజీరియా, బ్రిటన్‌లలో జరిగిన ప్రయోగాలు అద్భుత ఫలితాలిచ్చినవి. అటు తరువాత జరిగిన పరిశోధనలలో రూపొందించిన టీకామందుకు "వెరికొవాక్స్" అని పేరుపెట్టారు తమందునుకూడా నైజీరియాలో చాలామందికి ఉపయోగించగా చాలా మంచి ఫలితాలు నిచ్చినది. సంఘంలోని ప్రతిఒక్క శిశువుకూ ఈ కొత్త మందుతో టీకాలు వేస్తే అటలమ్మ వ్యాధిని పూర్తిగా

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ

దిగువ నుదాహరించిన కోర్సులలో వృత్తి నైపుణ్యపు సర్టిఫికెట్ పొందుటకుగాను 27-6-66 నుండి కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్‌లో, పరీక్షలు జరుపబడును.

1. ఆటో సర్వికింగ్
2. వడంగం- క్యాబినెట్ తయారీ
3. ఎలక్ట్రిక్ & గ్యాస్ వెల్డింగ్
4. ఎలక్ట్రిక్ వైరింగ్
5. సాధారణ మెకానిక్స్
6. హ్యాండ్‌లూమ్ నేయింగ్

కాకినాడ, ఆంధ్ర పాలిటెక్నిక్‌కు అనుబంధించియున్న పారిశ్రామిక పాఠశాలలో చదివియుండి ఇతరకు పరీక్ష ప్యాసు కానట్టి వారికి పరీక్షలు జరుపబడును. గుర్తించబడిన పారిశ్రామిక పాఠశాలలో శిక్షణ నిర్ణీతకోర్సుకు వెళ్ళనట్టివారు కూడా పరీక్షకు వెళ్ళవచ్చును. అయితే అట్టివారు దిగువ నుదాహరించిన నిబంధనల పూర్తి చేయవలెను.

(ఎ) 15-5-66న అభ్యర్థి ప్రిన్సిపాల్ ఆమోదించే స్థాయికి సంస్థ లేక సంస్థలలో ఎలక్ట్రిక్ వైరింగ్ పరీక్షలో 2 సంవత్సరములు, ఇతర పరీక్షలలో 6 మాసములు, సంబంధించిన వృత్తిలో ప్రాక్టికల్‌గా కనీసానుభవం కలిగియుండవలెను.

(బి) 15-5-66కు అభ్యర్థి 18 సం॥ తక్కువలేని వయస్సుకలిగియుండవలెను. వయోపరిమితి సడలింపులేదు.

నోటు: కనీస విద్యార్హత నిర్ణయించలేదు.

(2) ఇతర వివరములు నిర్ణీతపరములు. ప్రిన్సిపాల్ ఆంధ్ర పాలిటెక్నిక్, పి. బి. నెం. 60 కాకినాడ-1 కార్యాలయంనుండి వ్యక్తిగతంగా కాని లేక 25 పైసల స్టాంపులతో 9"×4" కొలతల సైజులో స్వీకృత అడ్రసుగల కవరు జతపరచిన దరఖాస్తు ప్రిన్సిపాల్‌కు పంపి పొందవచ్చును.

అన్ని అంశములు పూరించిన దరఖాస్తుఫారములు స్వీకరించే ఆఖరుతేది 16-5-66.

ప్రిన్సిపాల్

ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయం,

బర్కత్‌పురా-హైదరాబాద్-27

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డువారు తమ పథకముల అమలుజరుపుటకై గేటర్ హైదరాబాద్ మున్సిపల్ హద్దులలోను లేక మున్సిపల్ హద్దులకు 5 మైళ్లలోపుగానివున్నట్టి ఖాళీస్థలములపొందుటకై ప్రతిపాదించియున్నారు ఖాళీస్థలం ఒకచోట 5 ఎకరములకు తక్కువలేనట్టి వైశాల్యం కలిగియుండవలెను. పైన పేర్కొన్న సరిహద్దులలోపు పెద్ద ఖాళీ స్థలములు ప్రదేశములు కలిగియున్నట్టి స్వంత దాతలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దిగువ వివరములతో దరఖాస్తులు అసిస్టెంట్ ల్యాండ్ ఎక్విజేషన్ ఆఫీసర్ హౌసింగ్ బోర్డుకు 1-5-66 లోపు అందజేయవలెను.

ఏ కారణముచూపక ఏ దరఖాస్తునైన నిరాకరించే హక్కు హౌసింగ్ బోర్డుకు గలదు.

1. స్థలములు కలిగియున్న గ్రామం లేక సమీపము పేరు.
2. స్వాంతదారు పేరు.
3. స్థలం వైశాల్యం దాని పర్యే నెంబరు.
4. ఏ విధమైన భూసారం.
5. ఎకరానికి అంచనా ఖరీదు.

కన్యాకుమారివద్ద

వివేకానంద స్మారక మందిరం

నిర్మాణానికి

యు. పి. ప్రభుత్వంనుండి

లక్షన్నర విరాళం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కన్యాకుమారివద్ద వివేకానంద స్మారక మందిర నిర్మాణ నిధికిగాను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము 1.5లక్షలు విరాళ మిచ్చింది.

మందిర నిర్మాణానికి విరాళాలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలలో ఇది రెండోది. తొలి విరాళము పశ్చిమ బెంగాలు ప్రభుత్వము (లక్ష రూపాయలు)నుండి లభించింది.

వివేకానంద స్మారకమందిర నిర్మాణానికి మొత్తము 40 లక్షల ఖర్చు అంచనా వేస్తున్నట్లు నిర్మాణ సంఘం కార్యదర్శి శ్రీ ఏకనాథరానడే తెలిపారు.

చతుర్థ ప్రణాళికలో సమష్టి వ్యవసాయ క్షేత్రాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

సమష్టి వ్యవసాయాన్నిగూర్చి గాడ్గిల్ సంఘమువారి నివేదనానుసారము, చతుర్థ ప్రణాళికలో 1000 కొత్త సమష్టి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పుటకై ప్రభుత్వము నిశ్చయించింది. ఈపథకము కింద 1966-67 లో 70 సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ప్రారంభించబడుతాయి.

చతుర్థ ప్రణాళికా కాలములోనే, కొంత కాలముగా నిర్వహించబడుతున్న 2500 సమష్టి క్షేత్రాలను పునరుద్ధరించటము గూడా జరుగుతుంది. అయితే ఈసమష్టి వ్యవసాయ పథకానికి ఎంత ధనము కేటాయించాలన్న విషయములోనూ ఆర్థిక సహాయాన్ని ఏ విధముగా అందజేయటమన్న విషయములోనూ తుది నిర్ణయాలేవీ జరగలేదు.

వాటాల రూపములో విరాళాలివ్వటము, భూమి అభివృద్ధి ఋణాలివ్వటము, గోడౌనులు, షెడ్‌ల నిర్మాణానికిగాను ఋణాలివ్వటము, నిరవాణ నిబ్బందిని యేయ్యే వ్యయానికిగాను సబ్సిడీలు ఇవ్వటము. ఈ విధముగా సమష్టి క్షేత్రాలకు ఆర్థిక సహాయము చేయబడుతుందని భావించబడుతున్నది.

(యు పి యస్.)

వేలం ప్రకటన

పోలీసు కమీషనర్ కార్యాలయరీ అవరణలో 220 వెదుళ్ళు, 69 బొంయాస్, 40 తట్టెలు 18-4-66 ఉ॥ 10-30 కు వేలం వేయబడును. పాట దార్లందరు సమయమునకు హాజరు కావలెను.

పోలీస్ కమీషనర్ తరపున

హైదరాబాద్

వై.ఎం.సి.ఏ. బాలలింగం ట్రాఫీ

హైదరాబాదు, ఏప్రిల్ 10

హైదరాబాదు వై.ఎం.సి.ఏ. జట్టు విక్టరీ క్లబ్ గౌండు జట్టును 46-86 స్కోరుతో ఓడించి బాలలింగం స్మారక బాస్కెట్ బాల్ ట్రాఫీని కైవసంచేసుకున్నది ఈఫుయిల్ మ్యాచ్ ఇక్కడ వై.ఎం.సి.ఏ మైదానంలో జరిగింది. విజేతల జట్టులో ప్రభాకర్ (14), ప్రకాష్ (10) సమర్థంగా ఆడగా ప్రత్యర్థుల జట్టులో రామదాసు (16), బి సదానందం (10) బాగా ఆడారు.

పంచాయతీరాజ్ శాఖాముఖ్యకార్యదర్శి ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అయ్యప్ప ట్రాఫీ హాకీ బాల్ టోర్నమెంటు

ఆంధ్రపోలీసు జట్టు విజయం

అల్లెప్పీ, ఏప్రిల్ 10

ఇచ్చటజరిగిన అయ్యప్ప ట్రాఫీ హాకీబాల్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌జట్టు తెలుగు జూనియర్ కేంద్ర ఐటి ఐ జట్టును ఓడించింది. స్కోరు: 14-11, 14-13, 14-10.

లోగడ జరిగిన ఒక మ్యాచ్‌లో ఐటి ఐ జట్టు కాంజీరపల్లి కేంద్ర ఆర్డ్నెన్స్ స్పోర్ట్స్‌క్లబ్ జట్టును 14-5, 14-7 14-9 స్కోర్లతో ఓడించడం జరిగింది.

నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటు

హెచ్.ఏ.ఎల్., హైదరాబాదు విజయం

ఎర్నాకులం, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం జట్టుకు, తెలుగుజట్టుకు చెందిన హిందుస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్స్ (హెచ్.ఏ.ఎల్) జట్టుకూ మధ్య గతసాయంత్రం ఇక్కడ జరిగిన నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫయినల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు మూడు గోల్స్ కొట్టి రెండు గోల్స్ ఆధిక్యంతో విజయంపొందింది. ఆట నాలుగుగోల్స్ పూర్వార్థములోనే వచ్చాయి ఈ ఉభయ జట్టుల మధ్య లోగడజరిగిన రెండు మ్యాచ్‌లు 'డా' అయ్యాయి. మొదటిమ్యాచ్ 1-1 స్కోరుతో 'డా'కాగా రెండవది ఎటూ గోల్ కాకుండా డానే 'డా' అయింది. విజేతలజట్టుకు ఇన్‌సైడ్ రైట్ ఉస్మాన్ ఇన్‌సైడ్ లెఫ్టు లైఫ్ మహమ్మద్ యూసుఫ్ గోల్స్ సాధించిపెట్టగా ప్రత్యర్థులజట్టుకు ఔట్‌సైడ్ రైట్ శేషన్ స్వతంత్ర గోల్ చేశాడు.

ఇ.ఎం.ఇ. సెమీఫైనల్స్ ప్రవేశం

సికింద్రాబాదుకు చెందిన ఇ.ఎం.ఇ. బెంగళూరుకు చెందిన ఎం.ఇ.జి జట్లకు మధ్య లోగడ జరిగిన మరో క్వార్టర్ ఫయినల్ పోటీలో మొదటపేర్కొన్న జట్టు 1-0 స్కోరుతో గెలుపు సాధించింది. ఈఒక గోల్ ఆట ఉత్తరార్థంలో వచ్చింది.

రాఫిల్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్ టికెట్ల అమ్మకం ఉస్మానియా రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి, స్పోర్ట్స్ కౌన్సిలు అధ్యక్షులు శ్రీ మూకలరామచంద్రారెడ్డి ఫతేమైదాన్‌లోని లాల్ బహద్దుర్ స్టేడియంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ రాఫిల్ టికెట్లు అంటనగరాలలోనేగాక పాయి ఫతేమైదాన్‌లో నిర్మించబడిన ఇందిరా స్టేడియంకు రాఫిల్ రాబడిని వెచ్చించి స్టాడు ముగింపు తేది 1967 ఏప్రిల్ 1.

×

ముదాసుకు గోపాలన్ ట్రాఫీ

కొలంబో ఏప్రిల్ 10

ముదాసు క్రికెట్ అసోసియేషన్ జట్టుకు, సిలోను ఫుట్‌బాల్ ఎలెవన్ జట్టుకూ మధ్య ఇవ్వట జరిగిన గోపాలన్ ట్రాఫీ క్రికెట్ మ్యాచ్‌లో ముదాసు జట్టు తొలి ఇన్నింగ్సు ఆధిక్యం సాధించి పదిపై విజయం పొంది ట్రాఫీని కైవసం చేసుకున్నది. ఈమ్యాచ్ మూడు రోజులు జరిగింది. ముదాసు గోపాలన్ ట్రాఫీ లోగడ 1966వ సంవత్సరంలో గెలుచుకున్నది. తుది స్కోరు వివరాలు:-

ముదాసు: (మొదటి ఇన్నింగ్స్): 89, (రెండవ ఇన్నింగ్స్): (మొదటి ఇన్నింగ్స్): 149; (రెండవ ఇన్నింగ్స్): 157 (రెండు వికెట్లకు డిక్లేర్).

నాలుగవ టెస్టులో ఇండియా ఓటమి

పాటియాలా, ఏప్రిల్ 10

భారత్‌లో పర్యటిస్తున్న ఇరాన్ జట్టుకూ, భారతజట్టుకూమధ్య ఇచ్చట జరిగిన నాలుగవ రెజ్లింగ్ టెస్టులో ఇరాన్ గెలుపొందింది. ఇరాన్ రెజ్లర్లు మొత్తం అయిదు పోటీలు గెలుపొందగా భారతరెజ్లర్లు దేనిలో కూడా గెలువలేదు. రెండు పోటీలలో 'డా' అయ్యాయి ఒక పోటీలో ఇండియాకు 'వాక్‌ఓవర్' లభించింది.

ఆఖరు టెస్టుకు భారతజట్టు

ఇరాన్-ఇండియా రెజ్లర్ల జట్లకు మధ్య ఢిల్లీ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుచున్న చివర టెస్టుకు దిగువ పేర్కొన్న రెజ్లర్లను ఎన్నికచేశారు:-

ఫ్లయ్: మాల్యా. బాంటమ్: ఓమ్ ప్రకాష్ లేదా రఘాపానిగ్, లైట్: ఉదయచంద్ లేదా రామదయాల్; వెల్టర్: ముక్తార్ సింగ్ లేదా రామ్‌ధన్; మిడిల్: జిత్‌సింగ్; లైట్ హెవీ: మాదుతి మానె లేదా విశ్వనాథ్‌సింగ్; హెవీ: భీమ్‌సింగ్.

భారత చెస్ టీమ్ టెన్నిస్ జట్టు ఘనవిజయం

నైరోబీ ఏప్రిల్ 10

ఇక్కడ పర్యటిస్తున్న భారత చెస్ టీమ్ టెన్నిస్‌జట్టు స్థానికజట్టు నొకదానిని 7-0 స్కోరుతో ఓడించింది. భూపాయ్‌జీ, దివాన్‌లు చెరి రెండు మ్యాచ్‌లలో గెలుపొందగా భాటియా, మిస్ ఉషా సుందరాజ్, మిస్ కైటీ చార్జిమన్‌లు ఒక్కొక్క మ్యాచ్‌లో గెలిచారు.

నగరంలో జూడో పోటీలు

హైదరాబాదు ఏప్రిల్ 10

ప్రథమజాతీయజూడో ఛాంపియన్‌షిప్ పోటీలు మే 18వ తేదీనుంచి మూడురోజులపాటు ఇక్కడ జరగనున్నట్లు అఖిలభారత జూడోసమాఖ్య ప్రధాన కార్యదర్శి డా॥ విసోల్కర్ తెలియజేశారు

ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో తొమ్మిది రాష్ట్రాల జట్లు పాల్గొనగలవట.



హైదరాబాదు-ఎ

బుధవారం ఏప్రిల్ 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-40 అం॥వా. 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా. 7-15 లలిత గీతం: కె. శేషాచార్యులు, 7-30 యామిని వరలక్ష్మి, 7-45 కె ఎమ్ డొమింగో వయోలిన్, 8-00 అం॥వా 8-15 సంకీర్తనము, 8-30 షేక్‌హుస్సేన్: క్లారినెట్

మ॥12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం రాణి చిన్నమ్మ ప్రసంగం రచన: కె.వి.ఎన్. శాస్త్రి. 1-30 అం॥వా. 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 హైదరాబాదు బి వలె 2-01 కన్నడ లోకలు. 2-10 ఉ॥వా. 2-20 కె ఎం డొమింగో: వయోలిన్.

సా॥5.30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీత: 5-50 పద్యపఠనం, 6-00 అం॥వా. 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-20 వస్తుభాండం, 6-30 వ్యావసాయిక విషయాలు. 7-00 తె॥వా. 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 చిత్రసీమ 7-45 కాలచక్రం. 8-00 నాటిక 8-30 సుగమ సంగీత 8-55 వస్తుభాండం. 9-00 అం॥వా, 9-15 హిం॥వా 9-30 11 వ అఖిలభారత సాహిత్య సమారోహ్ (ఉర్దూ). 10-30 అం॥వా, 10-35 జనగణమన.

హైదరాబాదు బి

4203 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-20 హైదరాబాదు ఎవలె. 2-00 వాతావరణసూచన. 2-01 యామినీ వరలక్ష్మి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె. 7-00 తె॥వా. 7-15 లలిత సంగీతం, 7-30 సంగీత శిక్షణ, 7-45 చేనుపు: కియవిద్యాంశము, 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదు వలె

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజ, 1-30 అం॥వా, 1-40 హిం॥వా, సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పద్యపఠనం, 6-00 అం॥వా. 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 వస్తుభాండం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 దీక్ష 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 7-30 భారతదేశము-రైతులు అభివృద్ధి ప్రసంగం, 7-45 లలిత సంగీతం, ఎం. జోగులాంబ 8-00 మంగళహారతి నాటిక, రచన: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, 8-30 చిత్రతరంగిణి 8-55 వస్తుభాండం, 9-00 అం॥వా. 9-15 ఫోన్ 9-30 అఖిలభారత సాహిత్య సమారోహ్, 9-45 అకృత వర్షిణి, 10-30 అం॥వా, 10-35 జనగణమన.

సెన్సార్ నిబంధనలు

స్వయంగా పరిశీలనపత్పరచుకోవడం బాగుంటుందని

శ్రీ రాజబహద్దర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

చలనచిత్ర పరిశీలన వారుస్వయంగా ఒక సెన్సార్ నిబంధనలు ఏర్పాటు చేసుకోంటే బాగుంటుందని నేడు చిత్ర పరిశీలన ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ రాజబహద్దర్ అభిప్రాయం వెల్లడించారు.

నెహ్రూ నిబంధనలో భారతదేశపు చిత్రాలకు విదేశీ చిత్రాలకు మధ్య వ్యత్యాసం చూపరాదని చలనచిత్ర ప్రతినిధివర్గంవారు నేడాయనను కలసి తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

నేడాయనను కలిసినవారిలో దర్శకనిర్మాత శ్రీ బి. ఆర్. చోప్రా, దర్శకుడు శ్రీ యాష్ చోప్రా, నటీనటులు: సాధన, సునీల్ దత్, రాజేంద్రకుమార్, సంగీత దర్శకుడు రవి ఉన్నారు.

9వ సంయుక్త వారం

రాజ్యం ప్రొడక్షన్స్ శకుంతల

(తెలుగు)

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం

దర్శకుడు: కె. కామేశ్వరరావు

సంగీతం: ఘంటసాల.

తా॥ ఎన్. టి. రామారావు, బి సరోజాదేవి పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ — రమేష్-విజయవాడ

నేటిరాత్రి — నేటిరాత్రి

అఖిలభారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బహుమతి పొందిన చిత్రం

రాజ్యంపిక్చర్స్-

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తా॥ ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి, రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

వసంత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

నేడే చూడండి

శ్రీ అనురూపా ఫిల్మ్స్

పిల్లాటియుద్ధము

రామినాయుడు

దర్శకత్వం S.రాజేశ్వరరావు

రాహత్ ముషీరాబాద్ — కిరణ్ హైదరాబాద్

రోజు 2 ఆటలు: 6-00 మరియు 9-30

—ఉషా పిక్చర్స్

10వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి

అమ్మకోసం

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల

నిర్మాత: తోట సుబ్బారావు

తా॥ యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య కె ఆర్. విజయ, యస్. వరలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్‌బాబు, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య.

కమల్ సాగర్ హైదరాబాద్

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30

అన్ని థియేటర్లలో ఆటల వేళలలో జడ్జాక్స్ బుకింగ్.

అంజలిలో టికెట్స్ తరగతి.

మరియు శ్రీమీటాకీస్-వరంగల్

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

దీపక్ హైదరాబాద్ * అజంతా సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు. 3-00, 6-45, 9-30

మరియు శ్రీ బి. జి. ఎస్ - వరంగల్



"అమ్మా, నా ప్యారీ మిఠాయిలన్నీ రావాలంటున్నాడు!"

వాటి వంటు మిఠాయిలు ఎందుకిస్తాడు! పిల్లలు పెద్దలుకూడా రుచికరము పుష్టికరము అగు మంచి ప్యారీ మిఠాయిలు అనివార్యమని గ్రహించారు. ఎటువంటి సందర్భమైనా సరే మీరు ప్యారీ మిఠాయిలను తినకుండా ఉండలేరు. పిల్లలగానో లేక అందంగా అమ్చు చేయబడ్డ ప్యారీస్ డబ్బాలలో బోనుగానో కొనండి. పంచుకోండి. ప్యారీ మిఠాయిలతో జీవితము ఎంతో విలాసవంతము.

Parry's

విశిష్టరకపు మిఠాయిలను తయారుచేయువారు

వీటిని వాడారా! సూపర్ బిస్కట్ స్కాచ్ హార్డ్ ఫ్రూట్స్-డైజెస్టివ్ గ్రీమీబిస్కట్-జింజర్ బ్రెడ్స్

పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

AWT-PRS-1440

లేఖాణి

హిందీపండితులకు 1వ గ్రేడ్ వేతన క్రమం

అర్యా!

ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారక మండలితరపున విద్యాశాఖామాత్యులు శ్రీ ఎ.బలరామిరెడ్డిగారిని 29-3-66వ తేదీన గుంటూరు జిల్లా లో లో అపరేటివ్ పెట్రోల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డమ్మగారి నాయకత్వమునకలుసుకొని ప్రైమరీ హైస్కూల్ మరియు హయ్యర్ సెకండరీ స్కూలులోనూ కనీసం ఒక -1వ గ్రేడ్ హిందీపండితుని పోస్టును వెంటనే మంజూరు చేయమని కోరుచూ మెమొరాండమును సమర్పించినాము.

ఈ సంవత్సరపు బడ్జెటులో ఇందు నిమిత్తం పదిలక్షల రూపాయలు ప్రత్యేకించి నామనియు, త్వరలో ఉత్తర్వులు వస్తాయని మనియు మంత్రిగారు సెలవు ఇచ్చియున్నారు. ప్రచారక మండలి తరపున ఆంధ్ర ప్రదేశ్‌లోని అందరు హిందీ పండితుల పక్షమున వారికి మా కృతజ్ఞతను తెలుపుకున్నాము. హిందీ పండితుల చిరకాల వాంఛితము నేటికి నెరవేరనున్నందులకు హార్దమును వెల్లడించుచున్నాను. ఇట్లు

చాపలి కోటేశ్వర రావు
ప్రధాన కార్యదర్శి
ఆంధ్ర ప్రదేశ్ హిందీప్రచారకమండలి
సాంబశివపేట, గుంటూరు -1.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
ఇండియన్ మెడిసెన్ శాఖ

ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రులలో ఆయుర్వేద, యూనానిలో కొన్ని కాంపౌండర్ల ఖాళీలకు యోగ్యులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, అభ్యర్థులు 1-7-66కు 18 సం. పూర్తి అయి 30 సం. పూర్తి కావట్టి వయస్సు మరియు దిగువ నుదాహరించిన యోగ్యతలు కలిగియుండవలెను.

1. శివ ఫారం లేక సమానమైన పరీక్ష ప్యాసు.
2. మద్రాసు ఇండియన్ మెడిసిన్ ఎగ్జామినర్ల బోర్డుచే విషయానుసారం ఇవ్వబడిన (ఆయుర్వేది లేక యూనాని) ఇండియన్ మెడిసెన్‌లో యోగ్యులైన కాంపౌండర్ల డిప్లొమా లేక విషయానుసారం ప్రిన్సిపాల్, గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజి, హైదరాబాద్ లేక, ప్రిన్సిపాల్, నిజామియా తిబ్బియా కాలేజి, హైదరాబాద్ లేక పైకయిన గుర్తింపబడిన సంస్థచే ఇవ్వబడిన యోగ్యులైన కాంపౌండర్ల సర్టిఫికెట్.

(ఉన్నత యోగ్యతలుగల అభ్యర్థులనుకూడా పరిశీలించబడును.)

ఎన్నికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా పనిచేయుటకు సిద్ధపడి వుండవలెను. రూఢిపరచు సర్టిఫికెట్ కాపీలతో దిగువ వివరములు కలిగిన దరఖాస్తులు దిగువ సంతకం చేసినవారి అడ్రసుకు 23-4-66 లోపు అందజేయవలెను. అవసరమయ్యే యెడల దరఖాస్తుదార్లు తమ స్వంత ఖర్చుపై సహైదరాబాద్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

1. పేరు (పెద్ద తరములలో).
2. దరఖాస్తు చేయుచున్న పదవిపేరు.
3. పుట్టిన తేది.
4. విద్యా యోగ్యతలు.
   (ఎ) సాధారణ విద్యాయోగ్యతలు.
   (బి) టెక్నికల్.
5. పూర్తి అడ్రసు.

జి. హనుమంతరెడ్డి
స్పెషల్ ఆఫీసర్,
ఇండియన్ మెడిసెన్ డిపార్టుమెంట్.

నేడే సా॥ 3-30 నుండి గొప్ప ప్రారంభం
జోహార్ ఫిల్మ్స్:
జోహార్ మరియు మెహమూద్ నటించిన
* గోవా *
తా: బి. ఎస్. జోహార్, మెహమూద్, నిమి, సోనియా సహాని.
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30

పురజనుల కోర్కెపై మరో పర్యాయం
14-4-66 గురువారం సా॥ 2-30కు విడుదల
విక్రమ్ ప్రొడక్షన్స్:
(రాష్ట్రపతి అవార్డు పొందిన చిత్రం)
అమరశిల్పి జక్కన్న
(ఈస్ట్‌మన్ కలర్)
తా॥ ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, నాగయ్య,
నిర్మాత, దర్శకుడు: బి. ఎస్. రంగా
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
బసంత్ - హైదరాబాద్
-నవయుగ

నేటి రాత్రి నేటి రాత్రి
మళ్ళీ మళ్ళీ చూచుటకు ప్రేరేపించే మహత్తర ప్రణయగాథా చిత్రం
వీనస్ పిక్చర్స్:
(మద్రాసు)
* సూరజ్ *
(టెక్నికలర్)
తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, లలితాపవార్, దేవిద్, ఆగ, జానీవాకర్.
నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి
దర్శకత్వం: టి. ప్రకాశరావు
సంగీతం: శంకర్ - జైకిషన్
జమ్‌ఖండ్ మహల్ (వర్‌కండిషన్డు), హైదరాబాద్
మినర్వా సికింద్రాబాద్
రోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
మినర్వాలో ఆటల వేళలలో అడ్వాన్సుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి
మరియు అశోక్ - నిజామాబాద్ శ్రీవిజయ- హన్మకొండ
-అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

Edited printed and published by M. Narsimhaiah
Reddy M. A. for the Golkonda publications, Ltd
At Golkonda printingpress Hyderabad (A.P.)

కాండూర్ వంతాయత్ సమితిలోని సంగం గ్రామంలో మంచినీటి సరఫరా పథకానికి అర్థికమంత్రి డా. యం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర కార్మిక ఉద్యోగ కల్పనశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ 69 వ జన్మదినాన్ని తెలంగాణా చర్మకారుల సంఘం జరుపుకున్నది. దీనిని ఈనెల 5న అర్థిక మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవము చేశారు. పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ టి. వి. రావులు అధ్యక్షత వహించారు.

ఏప్రిల్ మాసానికి వ్యవసాయ దారులకు సూచనలు

పొగాకును బారనుకు చేర్చే మంచిపద్ధతి

పొగాకు ఆకును తోటనుండి బారనుకు చేర్చేటప్పుడు మనం యెంతశ్రద్ధ తీసుకుంటే ఆకునాణ్యత కూడా అంత బాగుంటుంది. రద్దుకూడా అట్టేపోదు. సాధారణముగా ఆకును కోసిన తరువాత దానిని యిష్టమువచ్చినట్లు అండిలో తొక్కి పైన మనుష్యులు కూర్చొని బారనుకు పొగాకును చేరవేసే దృశ్యాన్ని మనం తరచుచూస్తూవుంటాం. కాని, ఇది మంచిపద్ధతికాదు ఈవిధముగా అంపై తొక్కిక్కుట వలన అది భౌతికముగా రెడిపోవడంమాత్రమే కాక, అండిలో దట్టంపబడిన ఆకులోపల పుట్టిన వేడిమివేత ఆకునాణ్యత బాగా దెబ్బతింటుంది. దీనివలన ఎక్కువసంఖ్యలో తక్కువ గ్రేడులు. యెక్కువ తుక్కలు లభిస్తాయి, అందువేత ఆకును బారనుకు చేరవేసేపద్ధతితోను, ఆకులకు శాళ్లను గుచ్చుటలోను మార్పులు చేయుటద్వారా ఈ లోపాన్ని చాలా మట్టుకు అరికట్టవచ్చును.

ఆకును బళ్ళమీదకు చేర్చిన తరువాత గుత్తులు గుత్తులుగ గుచ్చుట కంటె మొదట ఆకులను గుత్తులు గుత్తులుగ గుచ్చి తరువాత బండ్ల కెత్తుట మంచిది. పొలములో కోసిన ఆకును పొలములోనే వుండే చెట్ల నీడనుగాని, పందిరి క్రిందగాని నీడలో గుచ్చడం మంచిది. ఈ విధముగా గుచ్చిన ఆకులను కర్రలకు తగిలించి, సోపానములవలె పర్చాటు చేయబడిన అండి చట్టములకు అవర్చుట ప్రశస్తమయిన పద్ధతి. ఒక్క రెండ్ల అండిపై ఇటువంటి కర్రలను సుమారు 150 వరకూ అమర్చవచ్చును, ఈ విధముగా చేయుటవలన ఒకటిరెండు పర్యాయములు అండి యెక్కువ తిరుగ వలసి వచ్చినా ఆకునాణ్యతలో ఆ తేడా కనిపించగలదు,

అరటితోటల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్త

అరటి పిలకలను పాతిన తరువాత శీతకాలములో అయితే 7 నుండి 12 రోజులకొక పర్యాయము నీరు పెట్టవలసి వస్తుంది. ఆ విధముగా పదెనిమిదిపర్యాయములు నీరుపెట్టి తరువాత తోటను మొక్కలకు దెబ్బతగులకుండా మొక్కచుట్టూ నల్లిముత్రివ్వాలి, నేల బాగా బిగిసిపోయిఉంటే బాలగయిదు పర్యాయములు నీరుపెట్టిన తరువాతనే ఆ విధముగా త్రవ్వవచ్చును. తోటకు మూడుపర్యాయములు పుష్కలమైన సేంద్రియపు రెరువులు, రసాయనికపు రెరువులు వేయాలి. తోటన పాతిన రెండునెలల తరువాత మొదటి పర్యాయము మూడునెలల తరువాత రెండవ పర్యాయము, నాలుగునెలల తరువాత మూడవపర్యాయము ఈ ఎరువులు వేయాలి. ఎరువులకు వేసిన వెంటనే తోటకు నీరుపెట్టాలి.

అరటిదుంప నేలపై పట్టానికి కనిపించకుండా ఎప్పటికప్పుడు మొక్క మొదటను మట్టితో బాగా కప్పాలి. అరటిమొక్క పువ్వు వేసే వరకూ మొక్కచుట్టూ ఉండే పిలకలను తొలగించి వేస్తూండాలి. తల్లిమొక్క పువ్వు వేసే సమయములో ఒక పిలకను, గెలను కొట్టినప్పుడు ఒక పిలకను మాత్రమే పెరగడానికి అవకాశము యివ్వాలి ఈ పద్ధతిని అనుసరిస్తేనే అవి పెరిగి మంచి గెలలను ఇవ్వగలుగుతాయి.

అరటిరెట్టు గెలను అట్టే ఇరులో దక్షిణదిశగా వేస్తే వేసవిలో ఎండలకు గెల దెబ్బతినకుండా ఎదురొడ్డుగుతో కట్టాలి- గెలబరువుతో రెట్టు వంగిపోకుండా బలమయినచోట్లు ఏర్పాటు చేయాలి. పూర్తిగా అత్తముబు చేసిన తరువాత అరటిపువ్వునువిరిచివేయాలి.

కొబ్బరివిత్తనపు కాయలు

మేలిరకపు కొబ్బరి విత్తనాన్ని ఏలాగ ఎన్నుకోవాలి అనే మద్రాసు రాష్ట్రములో దీనికి సంబంధించిన పరిశోధనలు జరిగాయి. మేలిరకపు విత్తనాలను ఎన్నుకొనడానికి వేసవి కాలం చాలా అనుకూలమయినదని తేలింది.

నైఋతి ఋతు పవనాల ద్వారా వర్షాలు మొదుగా కురిసే పశ్చిమ ప్రాంతాలలో ఈ విత్తనాలను సేకరించడానికి ఫిబ్రవరి నుండి మేనెల వరకూ అనుకూలమయిన కాలం. మన తూర్పుతీరాలలో దీనికి ఏప్రిల్, మే, జూన్ మాసాలు అనుకూలమయినవి.

ఈవిధముగా విత్తనాల కాయలను ఎన్నుకొనడానికి కాయలు బాగా తయారయినప్పుడు- అనగా అవి 12 మాసాలపాటు చెట్టుపైన వున్నప్పుడు అనువయిన కాలము. ఆ విధముగానే పదకొండునెలలపాటు చెట్టుపైన ముదిరిన కాయలుకూడా విత్తనాలకు బాగా పనికివస్తాయని తేలింది. ప్రశస్తమయిన చెట్లనుండి మాత్రమే విత్తనాలను ఎన్నుకోవాలి. వీటిని నమ్మకమయిన విత్తనాల ఉత్పత్తి కేంద్రములనుండి సేకరించడము శ్రేయస్కరం.

చెరుకు కాండము దొలుచు పురుగును అరికట్టుట

కడలూరులోని చెరకు పరిశోధనా కేంద్రములో మూడు సంవత్సరముల పాటు కొనసాగించిన పరిశోధనల ఫలితముగా చెరకు పంటకు విపరీతముగా నష్టాన్ని కలిగించే కాండము దొలుచు పురుగును అరికట్టే మార్గములు కనుగొనబడినవి. చెరకు తోట తేతవయస్సులోనే దీనిని అరికట్టాలి.

0.25 శాతం డి. డి. టి. 01 శాతం ఎండ్రిన్, 0 · 1శాతం ఆల్డ్రిన్ గామా బి. హెచ్. సి. 20 శాతం (ఇ. సి) ఈ పరిశోధనలలో పరీక్షించబడినాయి. 5 పౌనుల గామా బి. హెచ్. సి. 20 శాతం (ఇ. సి) ని 100 గాలన్‌ల నీటిలో కలిపి మిశ్రమం తయారు చేయబడింది చెరకువిత్తనాన్ని నాటేటప్పుడే ఈ మిశ్రమాన్ని వరుసలుగా నాటిన చెరకువిత్తనముపై నీటిని చిమ్ముడబ్బాతో చల్లగా కాండము దొలుచు పురుగు అరికట్టబడటమే గాక ఇనుకనేలలలో కనిపించే చెదలుకూడా అరికట్టబడినాయి. ఈ మిశ్రమమువలన నూటికి 62 1వంతుల నష్టము తొలగించబడింది.

పాడి పశువులకు పత్తిగింజల పిండి

పత్తిగింజలలో కొవ్వు పదార్థాలు ఎక్కువగా వున్నాయి పాడి పశువులకు ఆహారముగా పత్తి గింజలు పెట్టినప్పుడు కొవ్వు పదార్థాలలో చాలా భాగం జీర్ణముకాకుండగా బయటికి వెళ్ళిపోతాయి. కాని, పత్తిగింజల పిండిని వాటికి పెట్టివట్లయితే దానిని పశువులు సులభముగా జీర్ణము చేసుకుంటాయి పత్తిగింజల పిండి పౌష్టిక విలువకూడా దాదాపు పత్తిగింజలతో సమానముగానే వుంటుంది. గింజలకంటే పిండిధర తక్కువ; అందువేత మేతఖర్చు కూడా తగ్గుతుంది.

పత్తిగింజలపిండి పనిచేసే ఎడ్లకు కూడా మంచిదే. ఎడ్లకుపెట్టేపుష్టికరమైన ఆహారములో ఈ పిండిని కూడా ఒక భాగముగా చేర్చిపెట్టవచ్చును.

నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు

మనదేశములో ఎకరానికి సగటు రాలుబడి ఎంతో తక్కువ అని మన వ్యవసాయశాస్త్ర విద్యార్థులు పదేపదే అంటూండటం మనం వింటూంటాము, దీనికి తోడు యూరప్ దేశాలలోను, జపాన్‌లోను పండేపంట ఎంతో ఎక్కువ అ అదేశాలను ఆ కాశానికి ఎత్తి మాట్లాడుతూండటం కూడా మనము వింటున్నాము. దీనికి కారణం జపాన్ దేశపు వ్యవసాయదారులు మనదేశంలోని అనేకరాష్ట్రాల వ్యవసాయదారులకంటే తెలివైన వారు కావడమూ కాదు; ఇంతకంటేఎక్కువ కష్టించినిచేసే వారూ కావడం కాదు జపాన్ దేశంలో 15,000 000 టన్నుల నత్రజని ఉత్పత్తి అవుతోంది. అనగా జనాభా సంఖ్యతో పోల్చిచూస్తే 15 కిలోగ్రాముల నత్రజని తయారవుతూందన్నమాట. అదేవిధముగా మనదేశములో కూడా నత్రజని ఎరువులను మనము కూడా ఉత్పత్తిచేయగలిగితేఅంతకంటేకూడా ఎక్కువ పంటలను పండించవచ్చును

ఈపరిస్థితి మారాలంటే మనం రసాయనికపు రెరువుల అధికోత్పత్తికి అతడ్డ ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుంది ఈక్లిష్ట సమస్యా పరిష్కారానికి నత్రజని, భాస్వరం, పొటాషియం (ఎన్. పి. కె.) ఎరువులను సరిపడినంతగా ఉత్పత్తిచేయడం ఒక్కటే మార్గం.మన తృణ ధాన్యాలకు కావలసినఈఎరువులు ఎప్పుడైతే మనం ఉత్పత్తిచేయగలుగుతామో ఆరోజున మన ఆహారసమస్యా పరిష్కారానికి సరియైన మార్గాన్ని కనుగొనినవారమౌతాము.

(ఎ.పి.ఎ.ఆర్)

నాగాలాండు సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేసేయత్నం

మైకేల్ స్కాటు చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నాగాలాండు సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేసేందుకు తాము చేసిన ప్రయత్నానికిరెవరెండు మైకేల్ స్కాట్ భారత ప్రభుత్వానికి తమ విచారాన్ని వ్యక్తం చేసినట్లు తెలియవస్తున్నది.

నాగాలాండు విషయాలపై స్కాట్ విదేశీ ప్రభుత్వాలకు వ్రాయటం సాహిత్యాన్ని పంచటం వంటి పనుల ద్వారా దానిని అంతర్జాతీయ సమస్యగా చేసే యత్నాన్ని భారతదేశం తీవ్ర అభ్యంతరాన్ని తెలిపింది. శాంతి సంప్రదింపులకు విదేశీ పరిశీలకులను పంపించే ప్రయత్నం కూడా వీరు చేసినట్లు తెలుస్తున్నది.

అజ్ఞాత నాగాలను తమ భూభాగంలోనికి రానీయనందుకు బర్మా ప్రభుత్వముపై వీరు ఆగ్రహించినట్లుకూడా తెలిసింది.

రెవరెండ్ స్కాట్ కార్యకలాపాల యెడల భారత ప్రభుత్వం తన అభ్యంతరాన్ని తెలిపినట్లు నేడు లోకసభలో విదేశీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెల్లడించారు.

కొత్తరకం రెఫ్రిజిరేటర్

లండన్, ఏప్రిల్ 11

ఇంతకుపూర్వంవాడుకలోఉన్న రెఫ్రిజిరేటర్ల కంటేచాలా తక్కువగా ఉష్ణోగ్రతలో పనిచేసే కొత్తరకం రెఫ్రిజిరేటర్‌ను లండన్ అలెగ్జాండ్రా పాలెస్‌లో మార్చి 28 నుండి 31 వరకూ జరిగిన భౌతిక శాస్త్ర ప్రదర్శనలో చూపించారు. సుమారుమంచి ఒక డిగ్రీలో ఏడొవంతు వేడిలో యీ రెఫ్రిజిరేటర్ పనిచేస్తుంది. అనగా స్థిర ఉష్ణోగ్రతకు సంబంధించిన కొత్త పరిశోధనలు జరిపే అవకాశమేర్పడినది. ఈ రకం రెఫ్రిజిరేటర్లను వాణిజ్య అవసరాలకు బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేస్తున్నది.

ప్రభుత్వ నూతన ఎరువుల విధానం

లోకసభలో మంత్రి అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ప్రభుత్వ ఎరువులవిధానాన్ని రసాయనాలు-ఇంధనాలమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు లోకసభలో సమర్థించారు.

తమకాళ బడ్జెట్ పద్దుమీద జరిగిన చర్చకు సమాధానమిస్తూ నూతనవిధానంవల్ల ఎరువులు ఇకమీదట తక్కువ ధరకు లభిస్తాయన్నారు.

ప్రభుత్వం ఎరువులను దిగుమతి చేయటంచేతనూ, ప్రభుత్వ రంగంలోని కర్మాగారాలు, ఎరువులను విరివిగా ఉత్పత్తి చేయటంచేతను ప్రైవేటు ఉత్పత్తిదారు రైతునుకూడగొట్టే అవకాశం వుండదని మంత్రి చెప్పారు

విదేశీ ఎరువుల కంపెనీలకు, తమ పరుకులధరల నిర్ణయం విషయంలో ఇచ్చిన స్వాతంత్ర్యాన్ని మంత్రి సమర్థించారు.

ఎరువుల ఉత్పత్తి స్థితిని అభివృద్ధి చేయుటకు ఈమధ్య ప్రభుత్వం రెండు మార్గాలను అవలంబించిందని మంత్రి అన్నారు.

అమోనియా, కృత్రిమయూరిమూ, పస్ఫాల ఉత్పత్తి విధానాన్ని అమెరికా, ఇటలీలవద్ద భారతప్రభుత్వంకొన్నదనీ ప్రభుత్వరంగంలో రెండు పెద్దఎరువుల కర్మాగారాలను నిర్మించ దలచిందనీ మంత్రి వివరించారు.

మాంగనీస్ ఖనిజానికై అన్వేషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

నాల్గవ ప్రణాళిక కాలములో మాంగనీస్ ఖనిజపు దేశీయ మరియు విదేశీయ అవసరాలకు తీర్చడానికి ప్రత్యేక అన్వేషణలు జరుగుతున్నాయని గనులు, లోహాలశాఖ మంత్రి శ్రీ ఎస్-కె. డే తమ మంత్రిత్వపు ఎం.పి.ల సలహా సంఘ సమావేశంలో తెలిపారు- మధ్యప్రదేశ్ కోరాపుట్, బోలంగీర్, బాంస్వారా, ఉదైపూర్ ప్రాంతాలలో మాంగనీస్ ఖనిజానికై అన్వేషణలు జరుగుతున్నాయని వీరు సూచించారు.

నిమిషానికి 2160 మాత్రలు తయారు చేసే యంత్రం

లండన్, ఏప్రిల్ 11

నిమిషానికి 1,500-2 160 మాత్రలను తయారుచేసే రోటరీయంత్రాన్ని లివర్ పూల్‌లోని మానెస్టీ మెచిన్స్ లిమిటెడ్ నిర్మించినది. మందులను తయారుచేసే సంస్థలకూ, రసాయనాలను తయారుచేసే సంస్థలకూ బాగా ఉపయోగ పడుతుంది. చూర్ణాలను కూడా ఈ యంత్రముతో తయారు చేయవచ్చు.

కేన్సరువ్యాధి:పొగాకు, తమలపాకుల వాడకం

అనే విషయ పరిశోధనకు తాతా సంస్థ పూనిక

బొంబాయి, ఏప్రిల్ 11

పొగాకు, తమలపాకుల వాడకం కేన్సరువ్యాధికి కారణమవుతున్నయా? అన్న విషయంపై పరిశోధన చేయుటకు తాతా పరిశోధన సంస్థ నిశ్చయించారు.

నాలు గ్రామీణ కేంద్రాలలో పరిశీలన జరుగుతుంది. దీనికయ్యే ఖర్చులకుగాను పదిహేను లక్షల రూపాయలను అమెరికా ప్రభుత్వం ఇస్తుంది.

12 వ సంయుక్త వారం
కల్పనాలోక్:
కాజల్
(ఈస్ట్‌మన్ కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని,
హెలన్ & మహమూద్
దరకత్వం: రామ్‌మహేశ్వరి
సంగీతం: రవి
లిబర్టీ హైదరాబాద్ ప్రకాష్ హైదరాబాద్
ఆటలు: 8-00 6-15, 9-30
నటరాజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-15, 9-30
మరియు కిరణ్ కిరణ్
కొరంగాబాద్ లాతూర్
ధవలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

15-4-66 (శుక్ర) మా॥12-30కు విడుదల
అత్యద్భుత సాహస కృత్యాలు అనుపమానమైన అనుమానాస్పద సన్నివేశాలతోనిండిన గూఢచారిత్వపుగాథా చిత్రం.
ఓ. ఎస్. ఎస్. 117
మిషన్ ఫర్ ఎ కిల్లర్
(ప్రయోగశాలకు మాత్రమే)
(ఈస్ట్‌మన్‌కలర్, సినిమాస్కోప్)

తా: మైలెన్ డెమాన్‌గెట్, ఫ్రెడిక్ స్టాఫర్డు.
దర్శకత్వం: ఆండ్రే హునెబెలె
నౌరంగ్-హైదరాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
మా॥ 12-30, 3-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

15-4-66 శుక్రవారం ఉదయం ఆటతో
గొప్ప ప్రారంభం
"ఆనిసీ ఎరుగని కమ్మని హాస్యం, కరుణపూరితమైన ప్రణయరసం కన్నుల పండువైన నృత్యాలతో మిమ్ముల తన్మయులజేయు వినోదాత్మక చిత్రం
మూవీస్థాన్ వారి:
ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి
దర్శకత్వం: యస్. బెనర్జీ
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
తా॥ షమ్మీకపూర్, బి. సరోజాదేవి, విద్దూ, జానీవాకర్, నజీర్ హుసేన్, ధుమల్, ప్రవీణ్ చౌదరి, మిమామంతాజ్ వగైరా.
అశోక్, ఆషా హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: ప్రతిరోజూ 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30
ఆటలసమయములలో అడ్వాన్సు బుకింగ్
-చిత్రలోక్ రిలీజ్